నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, ఫిబ్రవరి 01, 2026 | సంపుటి - 20 | సంచిక 133 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# నేటి బడ్జెట్ నిర్మలమ్మకు ప్రత్యేకం

## ఒకే ప్రధాని దగ్గర ఆర్థిక మంత్రిగా రికార్డు



న్యూఢిల్లీ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న ఆదివారం కేంద్ర బడ్జెట్ 2026-27ను ప్రవేశపెట్టనున్నారు. ఈ ఏడాదితో ఆమె వరుసగా తొమ్మిదో సారి బడ్జెట్ ప్రవేశ పెట్టడం ద్వారా మహిళా ఆర్థికమంత్రిగా రికార్డు సాధించనున్నారు. ఇది భారతదేశ పార్లమెంటరీ, ఆర్థిక చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయి. గతంలో మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ అత్యధిక బడ్జెట్లను(10) ప్రవేశపెట్టిన రికార్డును కలిగి ఉన్నారు. అయితే ఆయన వరుసగా కాకుండా.. వేరు వేరు ప్రధానుల హయాంలో ప్రవేశపెట్టారు.

తరువాయి 2లో



2

# గోదావరి పుష్కరాలకు సిద్ధం కండి

- పుష్కరఘాట్లు, రహదారుల విస్తరణపై దృష్టి
- త్వరితగతిన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి
- రాష్ట్రంలో రోడ్ల నిర్వహ; మరమ్మత్తులకు పెద్దపీట
- 2036 ఒలింపిక్స్ నాటికి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దాలి
- విజన్ 2047 లక్ష్య సాధనలో భాగంగా వివిధ శాఖల అధికారులతో సిఎస్ సమీక్ష

హైదరాబాద్ : వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాలకు పుష్కర ఘాట్ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, ఇతర మౌలిక వసతుల కల్పనకు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.




# రాష్ట్రాన్ని ఐదేళ్లు పట్టి పీడించిన జగన్



- పాస్ పుస్తకాలపై, రాళ్లపై జగన్ ఫోటోలు
- అందుకోసం 700 కోట్లు తగలేశారు
- ల్యాండ్ టైటిలింగ్ యక్ట్‌తో నల్లచట్టం
- కుప్పంలో 5,555 ఈ-సైకిళ్లు పంపిణీ
- గిన్నిస్ రికార్డుకెక్కిన కార్యక్రమం
- కుప్పంలో మండిపడ్డ సిఎం చంద్రబాబు

చిత్తూరు : ఐదేళ్ల పాటు కొందరు రాష్ట్రాన్ని పట్టి పీడించారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్యాంపర్ చేయలేని విధంగా ఆధునిక టెక్నాలజీ వినియోగించి, పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు'అది మీ భూమి, మీ ఆస్తి.. దానిపై జగన్ ఫొటో ఎందుకు' అని మండిపడ్డారు. కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం శాంతిపురం మండలం తుమ్మిసి వద్ద జరిగిన ప్రజావేదికపై ప్రసంగించారు. ప్రజల ఆస్తుల మీద ఫొటోలు వేసుకున్నారని మండిపడ్డారు. దుర్మార్గం చేసింది చాలక తన పాలనే బెటర్ అంటూ ఇప్పుడు జగన్ మాట్లాడుతున్నారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గెలాక్సీ గ్రానైట్‌తో సర్వే రాళ్లు వేశారని

తరువాయి 2లో



# రూ.1.07 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన

### కాలుష్యరహిత నగరంగా నెల్లూరు: మంత్రి నారాయణ

నెల్లూరు : జిల్లా అభివృద్ధికి మరో అడుగుపడింది. నెల్లూరు లో ఎండ్ టు ఎండ్ రోడ్ల పనులకు రూ.11 కోట్ల 75 లక్షలు మంజూరైనట్లు మంత్రి నారాయణ తెలిపారు. రూ.1.07 కోట్లతో చేపట్టిన తొలి విడత రోడ్డు పనులకు మంత్రి శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం రామిరెడ్డి కాలువ ఆధునికీకరణ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా నారా యణ మాట్లా డుతూ.. నెల్లూరును కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు మొత్తం

తరువాయి 2లో



# దేవదేవుడికి అపచారంచేసి అబద్ధాలా

- కల్తీ జరగలేదని ఇంకా దబాయింపులా
- వైసిపి మూల్యం చెల్లించుకోక తప్పదు
- సంబరాలు చేసుకోవడంపై మండిపడ్డ మంత్రి కేశవ్

అమరావతి : కోట్లాదిమంది హిందువుల నమ్మకాన్ని దెబ్బతీసి, కల్తీ నెయ్యితో లడ్డూలను తయారు చేయించి అక్రమాలకు పాల్పడ్డ వైకాపాను దేవుడు కూడా క్షమించడని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. దేవుడి మీద వారికి విశ్వాసం లేకపోవచ్చుగానీ, భక్తులుగా మాకు విశ్వాసం ఉందని అన్నారు. టీటీడీ లడ్డూ కల్తీ వ్యవహారంలో వైసీపీకి ఎలాంటి క్లీన్ చిట్ రాలేదని పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. వైసీపీ తమకు క్లీన్ చిట్ వచ్చినట్లు చేసుకుంటున్న ప్రచారం పూర్తిగా అసత్యమని, దేవదేవుడి విషయంలో పాపం చేసి సంబరాలు చేసుకోవడానికి ఆ పార్టీ నేతలకు సిగ్గుండాలని విమర్శించారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం స్వామివారి

తరువాయి 2లో



# కెసిఆర్‌లేని ఇంటికి నోటీస్ ఎలా అంటిస్తారు

- పోలీసుల అత్యుత్సాహం ఎవరి కోసం
- తెలంగాణ తెచ్చిన పెద్దాయననే అవమానిస్తారా
- ఎక్స్ వేదికగా మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

హైదరాబాద్ : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ రెండోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసును నందినగర్‌లోని ఆయన నివాసం గోడకు అతికించడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. 'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. తెలంగాణ సాధకుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ మీద ఈ దుర్మార్గపు వైఖరి ఏంటి? కేసీఆర్ స్వయంగా తానుంటున్న నివాసం చిరునామాతో పోలీసులకు సమాధానం ఇచ్చిన తర్వాత కూడా.. ఆయన లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గోడకు నోటీసులు అంటించి పైశాచిక ఆనందం పొందడం దారుణం.

2లో

# గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టిక్కెట్లు

## స్థానికంగా గెలిచే వారికే పార్టీ అండ

### రెబల్స్ బెడద లేకుండా చూసుకోండి

### కాంగ్రెస్ నేతలకు సూచించిన సిఎం రేవంత్



హైదరాబాద్ : మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలను కోరారు. ఈ మేరకు పలు సూచనలు చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించింది. ఈ జూమ్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా నుంచే పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో తదుపరి కార్యాచరణపై పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు, నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి. అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వద్దు. భాజపా, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలి. ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే. రెబల్స్ విషయంలో మాట్లాడి సమన్వయం చేసుకోవాలి. పార్టీ బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

తరువాయి 2లో



# నేడు పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్

- ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రసంగం
- ప్రవేశ పెట్టనున్న నిర్మలాసీతారామన్
- ఆదాయపు పన్ను మినహాయింపులపైనే అందరి చూపు

మిగతాది 2లో

# సిట్ నోటీసులపై కెసిఆర్ సమాలోచనలు

- కెటిఆర్, హరీష్ రావులతో పాటు న్యాయనిపుణుల సలహాలు
- సిట్ విచారణకు హాజరుపై తొలగని ప్రతిష్టంభన



# అమెరికాతో ఒప్పందంపై తొందరలేదు

- ఇయూతో ఒప్పందంతో దేశానికి మేలు
- అమలయ్యే తేదీని త్వరలో ప్రకటిస్తాం
- వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ వెల్లడి



న్యూఢిల్లీ : ఇటీవల భారత్ యూరోపియన్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ ఒప్పందం కుదు ర్చుకుంది. ఈ పరిణామం తర్వాత అమెరికాతో కూడా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారత్ కుదుర్చుకుంటుందా? అనే ప్రశ్నకు భారత వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ లేదని జవాబిచ్చారు. ఆయన జాతీయ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు. రష్యాతో చమురును కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై అమెరికా 50 శాతం పన్నుల్ని

2లో



# బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలి

- గతంలో లాగా కాకుండా కేటాయింపులు పెరగాలి
- అన్యాయాం జరిగితే బిజెపి ఎంపిలదే బాధ్యత
- మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో తెలంగాణను నిర్లక్ష్యం చేయొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వానికి వివక్ష ఉందన్నారు. దానిని సరిదిద్ది కేటాయింపులు చేయాల్సి ఉందన్నారు. తెలంగాణపై బడ్జెట్‌లో వివక్షత చూపిస్తే బీజేపీ ఎంపీలే బాధ్యత వహించాలని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో

తరువాయి 2లో

# నేటి బడ్జెట్ నిర్మలమ్మకు ప్రత్యేకం

అయితే నిర్మలమ్మ బడ్జెట్‌లో మెరుపులు ఉంటాయా...కొరడా దెబ్బలు తప్పవా అన్న దాని కోసం దేశం ఎదురు చూస్తోంది. ప్రపంచ ఆర్థిక మందగమనం నేపథ్యంలో బడ్జెట్‌పై ఊహాగానాలు చెలరేగుతున్నాయి. 1959-64లో ఆర్థిక మంత్రిగా మొరార్జీ దేశాయ్ మొత్తం 6 బడ్జెట్ లను, 1967-69 మధ్య 4 బడ్జెట్ లను సమర్పించారు. మాజీ ఆర్థిక మంత్రులు పి.చిదంబరం తొమ్మిది, ప్రణబ్ ముఖర్జీ ఎనిమిది బడ్జెట్ లను సమర్పించారు. వీరిద్దరూ వేరు వేరు ప్రధానుల హయాంలలో ఈ బడ్జెట్ లను ప్రవేశ పెట్టారు. అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హయాంలో వరుసగా 9బడ్జెట్ లను ప్రవేశపెట్టి.. ఒకే ప్రధాని హయాంలో అత్యధిక బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రిగా సీతారామన్ చరిత్ర సృష్టించనున్నారు. 2020 ఫిబ్రవరి 1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రజెంటేషన్ 2 గంటల 42 నిమిషాల పాటు చేసి అత్యంత పొడవైన బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డును నెలకొల్పారు. ఆ సమయంలో ఇంకా రెండు పేజీలు మిగిలి ఉండగానే తన ప్రసంగాన్ని ముగించారు. 1977లో హిరుభాయ్ ముల్జీభాయ్ పటేల్ చేసిన తాత్కాలిక బ్జడెట్ ప్రసంగం ఇప్పటివరకు అతి చిన్నదిగా ఉంది. ఇందులో 800 పదాలు మాత్రమే ఉంటాయి.

# కెసిఆర్ లేని ఇంటికి నోటీస్ ఎలా అంటిస్తారు

ఇది అహంకారం కాకపోతే మరేమిటి! 65 ఏళ్లు దాటిన వ్యక్తులను వారుంటున్న నివాసం వద్దే విచారించాలన్న నిబంధనను కూడా పోలీసులు అతిక్రమిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అసలు పోలీసులకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మీద అవగాహన ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. లేదా ముఖ్యమంత్రి చేతిలో కీలుబొమ్మల్లా ప్రతిపక్ష నాయకులను వేధించడమే పనా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ కేసులన్నీ ఛేదిస్తామని.. ప్రతి తప్పుడు పనిని వెలికితీసి తెలంగాణ ప్రజల ముందు పెడతామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ కొనసాగిస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు సిట్ అధికారులు నోటీసులిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గేటుకు నోటీసులు అంటించి.. పైశాచిక ఆనందం పొందడం దారుణం' అని కేటీఆర్ ధ్వజమెత్తారు.ఇది కేవలం 'పైశాచిక ఆనందం' పొందడమేనని కేటీఆర్ విమర్శించారు. చట్టం, న్యాయంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, అక్రమ కేసులను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి చేస్తోన్న ప్రతి తప్పుడు పనిని ప్రజల ముందు పెడతామని, సమయం వచ్చినప్పుడు ప్రజలే బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలి


మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ఈ పౌర్ణమి తెలంగాణకు వెలుగులు తెస్తుందా..? , చీకటి ఇస్తుందా..? చూడాలని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రతిసారీ తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఈ బడ్జెట్‌లోనైనా తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటు, ఉద్యమం పట్ల ప్రధాని నరేంద్రమోదీకి వ్యతిరేకత ఉందన్నారు. రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన వంటి తెలంగాణ ప్రతిపాదనలపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సూచించారు. ఈ విషయంపై కేంద్రానికి, బీజేపీకి చివరిసారిగా గుర్తు చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కేంద్ర విద్యాసంస్థల స్థాపనకు మోదీ ప్రభుత్వం సహకరించాలని కోరారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు తెలంగాణకి వస్తే తాము గౌరవంగా కలుస్తున్నామని ప్రస్తావించారు. పక్క రాష్ట్రాలకి నిధులు కేటాయిస్తే తాము తప్పు పట్టడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# రూ.1.07 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన

రూ.11 కోట్ల 75 లక్షలతో ఎండ్ టూ ఎండ్ రోడ్ల పనులు చేపట్టామని తెలిపారు. 96 ప్రాంతాల్లో ఈ పనులు జరుగుతున్నాయని.. మార్చి ఆఖరుకల్లా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చామని పేర్కొన్నారు. గరంలో శుభ్రత పెంపొందించేందుకు 28 స్వీపింగ్ మిషన్లను కేటాయించామని, రూ.20 కోట్లతో మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి నారాయణ వివరించారు. ముంపు ముప్పు నుంచి నెల్లూరును తప్పించేందుకు మాస్టర్ ప్లాన్‌తో ముందుకెళు న్నామని.. నగరాన్ని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఎవరికీ ఇబ్బంది కలగకుండా రామిరెడ్డి కాలువ ఆధునికీరణ పనులను చేస్తున్నామని.. ఎవరికైనా నష్టం జరిగితే వెంటనే ప్రత్యామ్నాయం చూపిస్తామని తెలిపారు. అయితే కొంతమంది దీన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజలే బుద్ధి చెప్పాలని, కుట్ర రాజకీయాలను తిప్పికొట్టాలని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# దేవదేవుడికి అపచారంచేసి అబద్ధాలా

లడ్డూ పవిత్రతను కాపాడేందుకు అనేక పకడ్బందీ నిబంధనలు పెట్టిందని.. కానీ,



వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ నిబంధనలను సడలించి కల్తీకి బీజం వేసిందని అన్నారు.వైసీపీ ప్రభుత్వ హయాంలోనే 2022లో సీఎఫ్‌టీఆర్ఐ నెయ్యి పేరిట సరఫరా అయిన పదార్థాల్లో జంతు అవశేషాలు ఉన్నాయని నిర్ధారించిందని.. ఆ నివేదికను నాటి వైసీపీ ప్రభుత్వం తొక్కిపెట్టడంతో పాటు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రి విమర్శించారు. దేవుడి ప్రసాదానికి ముడిసరకు పంపిణీని ఆర్థిక అంశంగా మాత్రమే గత పాలకులు చూశారన్నారు. వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్నకు హవాలా మార్గంలో వచ్చిన డబ్బు ఎవరెవరికి వెళ్లిందో తేలాల్సి ఉందన్నారు. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక ల్యాబ్ అయిన ఎన్‌డీడీబీ నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు జంతు అవశేషాలు ఉన్నాయని నిర్ధారణ చేసిన అంశాన్నే సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారని.. ఇదే విషయం సిట్ అనుబంధ ఛార్జ్ షీట్ 35వ పేజీలో స్పష్టంగా ఉందని మంత్రి వివరించారు. వైసీపీ చెబుతున్నట్లుగా క్లీన్ చిట్ ఎక్కడ వచ్చిందో వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని పయ్యావుల కేశవ్ డిమాండ్ చేశారు. చేసిన తప్పుకు క్షమాపణలు కోరాల్సింది పోయి, తప్పే జరగనట్లు ప్రజలను మోసం చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. చేసిన పాపానికి సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి అసత్యాలు ప్రచారం చేస్తారా అంటూ్గ ÷ర్ అయ్యారు. జరుగుతున్న విపరీత ప్రచారాలు చూసి తట్టుకోలేకే వాస్తవాలను ప్రజల ముందు పెడుతున్నామే తప్ప.. తిరుమల శ్రీవారి విషయంలో రాజకీయం చేసే ఉద్దేశం తమకు లేదని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. క్లీన్‌చీట్ అంటూ ఆ పార్టీ చేసుకునేది అసత్య ప్రచారమని మండిపడ్డారు. లడ్డూ పవిత్రతను కాపాడేందుకు తెదేపా ప్రభుత్వం అనేక నిబంధనలు ప్రవేశపెట్టింది. వైకాపా ప్రభుత్వం వచ్చాక నిబంధనలు సడలించి కల్తీకి బీజం వేసింది. కల్తీ నెయ్యి వ్యవహారాన్ని సీఎం చంద్రబాబు అంత తేలిగ్గా వదలిపెట్టరు. ఈ వ్యవహారాన్ని నడిపించిన వారెవరో తేలాల్సిందే. సీఎం కుప్పం పర్యటన అనంతరం కఠిన చర్యలు తీసుకుంటారు. తిరుమలలో ప్రక్షాళన కొనసాగాల్సిందే. కల్తీ నెయ్యి వ్యవహారంలో ఇంకా చాలా అంశాలు బయటకు రావాల్సి ఉంది. నెయ్యి కల్తీ జరిగిందని 2022లోనే తేల్చారు. ఆ నివేదికను తొక్కిపెట్టి అప్పటి వైకాపా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎందుకు చర్యలు తీసుకోలేదో ఆ పార్టీ సమాధానం చెప్పాలి. దేవదేవుడి పట్ల వారికి నమ్మకం లేదనుకోవాలా? అని మంత్రి పయ్యావుల అన్నారు.

# గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టిక్కెట్లు

నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మంత్రుల మధ్య అంతరం లేకుండా చూడాలి' అని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికల సర్వే నివేదికలను టీపీసీసీ చీఫ్ సీఎంకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ 90 శాతం స్థానాలను కైవసం చేసుకోవాలని రేవంత్ రెడ్డి టార్గెట్ నిర్దేశించారు. రెబల్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ఫిబ్రవరి 3 నుంచి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. తెలంగాణలో 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో జీహెచ్ఎంసీకి మినహాయింపునిచ్చారు. మొత్తం 2,996 వార్డులకు పోటీ జరగనుంది. ఈనెల 28 నుంచి ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. శనివారం నాడు నామినేషన్ల పరిశీలన జరగనుంది. ఫిబ్రవరి మూడున నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. ఆ రోజు ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఫలితాలు వెలువడనున్నాయి. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఫిబ్రవరి 1న హైదరాబాద్‌కు రానున్నారు. ఆయన వచ్చాక పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం నిర్వహించి మున్సిపల్ ఎన్నికలు, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించనున్నట్లు సమాచారం. ఆపై ఫిబ్రవరి 3 నుంచి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్న సీఎం.. పలు జిల్లాల్లో నిర్వహించే ప్రచార సభల్లో పాల్గొననున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

# నేడు పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్

న్యూఢిల్లీ : కేంద్రమంత్రి నిర్మలా సీతరామన్ ఆదివారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ వార్షిక బడ్జెట్ ఎప్పటిలాగే కొన్ని మెరుపులు, మరికొన్ని విరుపులు ఉండేలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. పెద్దగా ప్రభావితం కాకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెడతారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడుతుంది. అయితే ఆదివారం ప్రవేశ పెట్టనున్న కేంద్ర ఆర్థిక బ్జడెట్ 2026 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తమకు ఊరట లభించేలా బ్జడెట్ ఉంటుందనే ఆశతో ఉన్నారు. వారి ఆశలు నిజం చేసే దిశగానే కేంద్రం బ్జడెట్ ఉండనుందని సమాచారం. పన్నుల విషయంలో కీలక మార్పులు జరగవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్ 2026లో ఆదాయపు పన్ను నిబంధనలో పలు మార్పులు రానున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, సీనియర్ సిటిజన్లకు లాభం చేకూరేలా ఈ మార్పులను కేంద్రం తీసుకువస్తుందని సమాచారం. పన్ను నిర్మాణాన్ని సరళీకృతం చేయడం, పన్ను విషయంలో భారాన్ని తగ్గించడం, పారదర్శకత, డిజిటల్ పన్ను వ్యవస్థను ఎంచుకోవడానికి ఎక్కువ మందిని ప్రోత్సహించడమే లక్ష్యంగా బడ్జెట్ ఉండనుందన్న వార్తలు వస్తున్నాయి. పాత ఆదాయపు పన్ను చట్టం 1961 నుంచి.. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025 వరకు సరళమైన పరివర్తనలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. సత్వర పన్ను వాపసులు, సరళీకృత సమ్మతి కీలక లక్ష్యాలుగా ఉండనున్నాయని సమాచారం. వార్షిక సమాచార ప్రకటన, పన్ను చెల్లింపుదారుల సమాచార సారాంశం వంటి వ్యవస్థలు పన్ను దాఖలును సులభతరం చేశాయి. డిజిటల్ వ్యవస్థను మరింత నమ్మదగినదిగా, పారదర్శకంగా మార్చడంపై బడ్జెట్ 2026 దృష్టి సారించే అవకాశముంది. ఏఐని సరిగ్గా ఉపయోగించినట్లయితే పన్ను రిటర్న్‌లను ఆటోమేటిక్‌గా దాఖలు చేయొచ్చని, లోపాలను తగ్గించవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పన్ను వాపసుల కోసం రియల్‌టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ కూడా సాయపడనుంది. ఆదాయపు పన్ను కేసుల వేగవంతమైన పరిష్కారంపై ప్రాధాన్యం, క్రిప్టో, డిజిటల్ ఆస్తులపై స్పష్టమైన నియమాలకు ఉపయోగ పడుతుంది. మరోవైపు.. కొత్త పన్ను విధానం వచ్చినప్పటికీ కొన్ని అంశాల్లో పాత పన్ను విధానం అందుబాటులో ఉంటుందని సమాచారం. ముఖ్యంగా గృహ రుణాలు, బీమా ప్రీమియంలు, పదవీ విరమణ పొదుపులు, ఇతర పెట్టుబడులకు సంబంధించిన పన్ను తగ్గింపులకు సంబంధించి పాత విధానాలే ఉంటాయని తెలుస్తోంది. బాగా పన్ను రాయితీ కలిగిన వారు పాత పన్ను విధానం నుంచి ప్రయోజనం పొందడం కొనసాగించవచ్చు. అయితే తక్కువ పన్ను మినహాయింపులు ఉన్న వ్యక్తులు కొత్త విధానాన్ని మరింత ఆకర్షణీయంగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు. సరైన విధానాన్ని ఎంచుకోవడం ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఒక ముఖ్యమైన నిర్ణయం అవుతుంది. విద్యా, గృహ ఖర్చులు, రోజువారీ జీవన వ్యయాలను నిర్వహించే కుటుంబాలకు ఈ మార్పులు ఆర్థికంగా ఊపిరి పీల్చుకునే అవకాశాన్ని అందించవచ్చు. 2026లో ఆదాయపు పన్ను నియమాల మార్పు నుంచి సీనియర్ సిటిజన్లు కూడా ప్రయోజనం పొందవచ్చు. ముఖ్యంగా పెన్షన్ ఆదాయం, వాటి వడ్డీ ఆదాయాలపై సరళీకృత పన్ను విధించడం ద్వారా పన్ను దాఖలును సులభతరం చేస్తాయి. ఏది ఏమైనప్పటికీ.. ట్యాక్స్ ప్లేయర్లకు కేంద్రం శుభవార్త చెప్పనుందని ఆర్థిక నిపుణులు బలంగా చెబుతున్నారు. గత సంవత్సరం ప్రవేశ పెట్టిన పన్ను విధానం పెద్దగా ప్రయోజనకారిగా లేదన్న విమర్శలు వచ్చాయి.

# రాష్ట్రాన్ని ఐదేళ్లు పట్టి పీడించిన జగన్

దానిపై బొమ్మలు వేసుకున్నారని విమర్శించారు. రాళ్లపై బొమ్మల కోసం రూ. 700 కోట్లు ఖర్చుపెట్టారని ఫైర్ అయ్యారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో నల్లచట్టం తెచ్చారని మండిపడ్డారు. భూ వివాదాలు వస్తే స్థానిక కోర్టులకు వెళ్లే అవకాశం లేకుండా చేశారని ఫైర్ అయ్యారు. ఇంత ఘోరమైన చట్టం చేసి తనదే చాలా గొప్ప చట్టం అంటూ బుకాయిస్తున్నారని దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం చేపట్టిన నల్ల చట్టాన్ని.. తాము అధికారంలోకి రాగానే రద్దు చేశామని.. గత ప్రభుత్వంలో జరిగిన సర్వే తప్పిదాలను సరి చేస్తున్నామని తెలిపారు.. దేశంలోని ఏ రాష్ట్రమూ ఇవ్వనంత స్థాయిలో పెన్షన్ల ద్వారా సంక్షేమం అందిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. 'ప్రతి నెలా రూ. 2,730 కోట్ల మేర పెన్షన్ల పంపిణీ జరుగుతోంది. పెన్షన్ల కోసం తమిళనాడులో రూ. 315 కోట్లు, కర్ణాటకలో రూ. 392 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఏపీలో పేదలకు ఏ స్థాయిలో పెన్షన్ అంద చేస్తున్నామో ప్రజలు ఆలోచించాలి. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయి. ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం ఇచ్చాం. దీపం-2.0 పథకం కింద గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. అన్ని రంగాల్లోనూ మహిళల భాగస్వామ్యం పెరగాలి. ఆడబిడ్డలకు సరైన ప్రాధాన్యం ఇచ్చింది తెలుగుదేశం పార్టీనే. ఆస్తిలో మహిళలకు ఎన్టీఆర్ సమాన హక్కు కల్పించారు. నేను 33 శాతం రిజర్వేషన్‌ను ఉద్యోగాలు, విద్యా రంగంలో అమలు చేశా' అని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. 33 శాతం చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు రాబోతున్నాయని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. 'భవిష్యత్తులో మహిళలు పెద్ద ఎత్తున ఎంపీలు, ఎమ్మెల్యేలుగా అవుతారు. కుప్పం జలకళను సంతరించు కుంది. హంద్రీ - నీవాతో కాలువ ద్వారా కుప్పంలో అన్ని చెరువులూ కృష్ణా జలాలతో నిండాయి. హంద్రీ - నీవాతో అనంతపురానికి నీళ్లిచ్చాం. 10 లక్షల చెక్ డ్యాంలు నిర్మించాం. హంద్రీ - నీవా, గాలేరు - నగరితో సహా రాయలసీమ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. దేశంలో రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మారింది. ప్రస్తుతం 20 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగు ఉంది. దీన్ని రెట్టింపు చేసి 500 లక్షల మెట్రిక్ టన్నుల సాగు సాధిస్తాం. కూటమి ప్రభుత్వానికి వారసత్వ సమస్యలు ఉన్నాయి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# గోదావరి పుష్కరాలకు సిద్ధం కండి

గోదావరి నది తీరంలో దాదాపు 69 ప్రాంతాలలో 74 పుష్కర ఘాట్లను గుర్తించామని అధికారులు తెలిపారు. త్వరితగతిన



కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి తగు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను సి.ఎస్ ఆదేశించారు. విజన్ 2047 లక్ష్య సాధనలో భాగంగా ఈ రోజు రెవెన్యూ, దేవాదాయ, పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీస్ లు, రవాణా, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలపై డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ఉన్నతాధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. దేవాదాయ శాఖ పరిధిలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధి, సౌకర్యాల కల్పన, పరిపాలన వ్యవస్థ పై సమీక్షించారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. రాష్ట్రంలోని ఇతర ప్రముఖ దేవాలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, భక్తులకు అందిస్తున్న వసతులు, భద్రత, పారిశుద్ధ్యం, ప్రసాదాల పంపిణీ, రవాణా సౌకర్యాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా యాదగిరిగుట్ట, వేములవాడ, భక్తుల రద్దీ ఉండే ఇతర ఆలయాల్లో దర్శన క్యూల నిర్వహణ, పార్కింగ్, త్రాగునీరు, టాయిలేట్స్, పరిసరాల పరిశుభ్రత నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు. హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా చేనేత కళాకారులకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రోత్సహించాలని సూచించారు. రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ల శాఖ సమీక్షా సమావేశంలో భూ భారతి రికార్డుల నిర్వహణ, రైతులకు అందిస్తున్న సేవలు, భూ సర్వేలు, సబ్ రిజిస్ట్రార్ల కార్యాలయ భవనాల నిర్మాణం, ఇ-ఫైలింగ్, లైసెన్స్డ్ సర్వేయర్లు, 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యసాధన, తదితర అంశాలపై సమీక్షించారు. క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, సెట్విన్, రాష్ట్ర మ్యూజియమ్స్ అభివృద్ధి, ఆయా శాఖల పనితీరుపై సి.ఎస్ సమీక్షించారు. ప్రస్తుత కార్యక్రమాల అమలు స్థితి, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికల, తెలంగాణ 2047 విజన్ లక్ష్య సాధన పై విస్తృతంగా చర్చించారు. ముఖ్యమంత్రి ఆదేశాల నేపథ్యంలో రాబోయే 2036 ఒలింపిక్స్ నాటికి రాష్ట్రంలో అంతర్జాతీయ క్రీడాకారులను అధిక సంఖ్యలో తయారు చేసే విధంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రైజింగ్ 2047లో భాగంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ విధంగా క్రీడల అభివృద్ధికి యువతను గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడల వైపు మరింత ఆకర్షించే విధంగా విధానాలను రూపొందించాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. యువజన సర్వీసులు శాఖ ద్వారా అమలు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ శిక్షణ, యువత సంక్షేమ కార్యక్రమాలు లక్ష్య సాధనలో ఉండేలా పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. ముఖ్యంగా యువతలో క్రీడా ప్రతిభను గుర్తించి, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రోత్సహించే విధంగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. క్రీడాకారులకు అందిస్తున్న శిక్షణ, కోచింగ్ సదుపాయాలు, ప్రోత్సాహకాలు, అవార్డులు, ఆర్థిక సహాయంపై సమీక్ష జరిపి ప్రతిభావంతులైన క్రీడాకారులను మరింతగా ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎం కప్ వాట్సాప్ యాప్ ను ఆవిష్కరించారు. పర్యాటక రంగంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న చారిత్రాత్మక ప్రదేశాలను అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించాలని అన్నారు. రవాణా, రోడ్లు భవనాలు శాఖ సమావేశంలో రాష్ట్ర రహదారుల నిర్మాణం, నిర్వహణ, ప్రభుత్వ భవనాల నిర్మాణ పురోగతి, నాణ్యత ప్రమాణాలు, ప్రజలకు అందిస్తున్న సేవల సామర్థ్యం తదితర అంశాలపై ప్రధాన కార్యదర్శి సమగ్రంగా సమీక్షించారు. రహదారుల అభివృద్ధి రాష్ట్ర ఆర్థిక వృద్ధికి కీలకమని, ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలను అనుసంధానించే రహదారుల పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ విభాగంలో చేపట్టిన పలు ప్రభుత్వ ఆసుపత్రులు వరంగల్, ఎల్.బి.నగర్, ఆల్వాల్, సనత్ నగర్, న్యూ ఉస్మానియా, హైకోర్టు నూతన భవనం, భవన నిర్మాణ పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రవాణా శాఖకు సంబంధించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందించాలని, వాహనాల నమోదు, డ్రైవింగ్ లైసెన్సులు, రహదారి భద్రత చర్యల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, సెర్ప్, మిషన్ భగీరథ శాఖల పనితీరు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, గ్రామ పంచాయతీల పనితీరు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పథకం అమలు పురోగతి, గ్రామీణ రహదారుల అభివృద్ధి, మహిళ సంఘాల బ్యాంక్ లింకేజ్, తదితర అంశాలపై సి.ఎస్ సమీక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు సకాలంలో అందేలా అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. పథకాల అమలులో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పారదర్శకతను పాటించాలని అన్నారు. గ్రామాల్లో రానున్న వేసవి కాలంలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్, వికాస్ రాజ్, ముఖ్యకార్యదర్శులు శైలజా రామయ్యర్, సందీప్ కుమార్ సుల్తానియా, ఎన్. శ్రీధర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, సెర్ప్ సీఈఓ దివ్య, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ శృతి ఓఝా, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హన్మంతు, దేవాదాయశాఖ డైరెక్టర్ ఎస్. హరీష్, డైరెక్టర్ స్పోర్ట్స్ సోనిబాలా దేవి, డైరెక్టర్ కల్చర్ నరసింహారెడ్డి, ఇంజనీర్ ఇన్ చీఫ్ లు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# సిట్ నోటీసులపై కెసిఆర్ సమాలోచనలు

గజ్వేల్ : ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ జారీ చేసిన నోటీసులపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. నేతలు, న్యాయవాదులతో ఎర్రవల్లిలో సమాలోచనలు చేశారు. కేటీఆర్, హరీశ్‌రావు శుక్రవారం నుంచి ఎర్రవల్లిలోనే ఉన్నారు. ఆదివారం నాటి సిట్ విచారణ అంశంపై చర్చిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలో తాను ఉంటున్న ఇంటికే వచ్చి విచారించాలన్న కేసీఆర్ విజ్ఞప్తిని సిట్ తోసిపుచ్చిన విషయం తెలిసిందే. అక్కడకు రాలేమని చెబుతూ హైదరాబాద్‌లోనే విచారణకు హాజరు కావాలని స్పష్టం చేసింది. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ నందినగర్‌లోని నివాసంలో విచారణకు అందుబాటులో ఉండాలని పేర్కొంది. దీంతో ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద హడావుడి నెలకొంది. సిట్ నోటీసులపై మాజీ సీఎం కేసీఆర్ సమాలోచనలు జరుపుతున్నారు. నందినగర్ నివాసంలో సిట్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేదా అన్న దానిపై సస్పెన్స్ కొనసాగుతుంది. ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో తనని విచారించవచ్చన్న విజ్ఞప్తిని తిరస్కరించి నందినగర్ కే రావాలని సిట్ అధికారులు అంటున్నారు. సిట్ నోటీసులపై న్యాయ నిపుణుల సలహా తీసుకున్న అనంతరం కేసీఆర్ తీసుకుబోయే నిర్ణయంపై ఉత్కంఠ చెలరేగుతుంది. .అయితే ఇప్పటికే మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డిలతో గులబీ బాస్ కేసీఆర్ సమావేశం అయ్యారు. ఫామ్ హౌస్ లోనే కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావులు ఉన్నారు. నేడు మరోసారి బిఆర్ఎస్ కీలక నేతలతో కెసిఆర్ సమావేశం సమావేశం అయ్యారు. మరోవైపు ఫామ్ హౌస్ లో బీఆర్ఎస్ పార్టీలో చేరికల ప్రోగ్రాం కొనసాగుతుంది. కేటీఆర్ సమక్షంలో నాగార్జున సాగర్ నియోజకవర్గ బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పార్టీ కండువా కప్పుకోనున్నారు.

# అమెరికాతో ఒప్పందంపై తొందరలేదు

విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అమెరికా బెదిరింపులకు లొంగి.. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి భారత్ లొంగిపోయిందనే వార్తలొచ్చాయి. అయితే.. అమెరికాతో వాణిజ్య ఒప్పందం ముగింపు దిశగా సాగుతుందని పీయుష్ గోయల్ తాజాగా అన్నారు. ఇయుతో భారత్ కుదుర్చుకున్నది మంచి ఒప్పందం. ఈ ఒప్పందం విషయంలో మేము చాలా చురుగ్గా పాల్గొన్నాము. ఈ ఒప్పందం విషయంలో ఇరుపక్షాలు సంతృప్తి చెందాయి. ఈ ఒప్పందం ఎప్పుడు అమల్లోకి వస్తుందో తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు ఆయన ఈ ఇంటర్వ్యూలో చెప్పారు. అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం చేసుకుంటుందా? అని ప్రశ్నించగా.. అమెరికాతో ఒప్పందం విషయంలో కానీ.. ఆ దేశంతో పరిష్కరించుకోవాల్సిన సమస్యలు కానీ ఏమీ లేవని నేనకుటున్నాను. కానీ ప్రస్తుతం మేము అమెరికాతో ఒప్పందం చేసుకోకూడదని అనుకుంటున్నాము. ఆ దేశంతో ఒప్పందం ముగించాలనే ఆలోచిస్తున్నాము అని గోయల్ అన్నారు.్గ ÷నడా ప్రధాని మార్క్ కార్నీ ఈ ఏడాది మార్చిలో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో కెనడాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే అవకాశముందని గోయల్ తెలిపారు.

# మహా ఉప ముఖ్యమంత్రిగా సునేత్రా పవార్ ప్రమాణం

### అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ

ముంబై : నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత, రాజ్యసభ ఎంపీ, దివంగత అజిత్ పవార్ సతీమణి సునేత్ర పవార్ మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా శనివారంనాడు ప్రమాణస్వీకారం చేశారు. ముంబైలోని లోక్‌భవన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, మరో ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, మహాయుతి మంత్రులు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఎన్‌సీపీ నేతలు శరద్ పవార్, ఆ పార్టీ ఎంపీ సుప్రియా సూలే ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. సునేత్ర పవార్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో రాష్ట్రంలో ఆ పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె గుర్తింపు పొందారు. అజిత్ పవార్ ఇటీవల విమాన ప్రమాదంలో మరణించడంతో ఆయన స్థానంలో డిప్యూటీ సీఎం పగ్గాలను సునేత్ర చేపట్టారు.విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్ ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఎన్నికయ్యారు. రాజ్యసభ ఎంపీ అయిన ఆమె శనివారం ఉదయం ముంబైలోని విధాన్ భవన్‌కు చేరుకున్నారు. అక్కడ ఎన్సీపీ ఎమ్మెల్యేలతో సునేత్రా పవార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమెను ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజ్యాంగం ప్రకారం శాసన సభ లేదా శాసన మండలికి ఎన్నిక కాని వ్యక్తి కూడా మంత్రి పదవి చేపట్టవచ్చు. అయితే ఆ వ్యక్తి ఆరు నెలల్లోగా శాసనసభ సభలేదా శాసనమండలి సభ్యుడిగా ఎన్నికవ్వాలి. దీనికి ముందు, శనివారం ఉదయం ఎన్‌సీపీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర పవార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లెజిస్లేటివ్ బిల్డింగ్‌లో జరిగిన సమావేశంలో సునేత్ర పేరును ఎమ్మెల్యే దిలీప్ వాల్సే పాటిల్ ప్రతిపాదించగా, ఎన్‌సీపీ మంత్రి ఛగన్ భుజ్‌బల్ బలపచారు. అనంతరం ఏకగ్రీవంగా పార్టీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర ఎన్నికయ్యారు. సునేత్ర పవార్ డిప్యూటీ సీఎం పదవితో చేపట్టంతో అజిత్ పవార్ చేపట్టిన శాఖలను కూడా ఆమెకు అప్పగించనున్నారని తెలుస్తోంది. అయితే అజిత్ పవార్ చేతిలోని ఆర్థిక శాఖను మాత్రం ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తన వద్దే ఉంచుకోనున్నారని, దీనికి బదులుగా మరో శాఖను ఆమెకు అప్పగిస్తారని తెలుస్తోంది. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సునేత్ర పవార్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఈ బాధ్యతలు చేపట్టిన తొలి మహిళగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, దివంగత అజిత్‌దాదా పవార్ కలలను సాకారం చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తారనే నమ్మకం తనకుందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు.



మేడారం జాతరలో వన దేవతలైన సమ్మక్క, సారలమ్మ తల్లులను దర్శించుకొని, గద్దెలకు మొక్కులు సమర్పించుకుంటున్న టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్

# చివరివరకు ప్రజల మధ్యే ఉంటా : అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**మరో రెండు హామీలు అమలు చేయక పోతే ఓటు అడగ**

**ఇచ్చిన హామీలకు కత్తెర వేసిన కేసీఆర్**

**ధర్మపురి ప్రతినిధిజనవరి 31 (నినాదం) :** ధర్మపురి ప్రజల ఆశీర్వాదంతో ప్రజా ప్రతినిధిగా ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేస్తానని బ్రతికి ఉన్నంతకాలం ప్రజల మధ్యే ఉంటానని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేసారు. శనివారం ధర్మపురి పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. 15 వ వార్డు లో పర్యటించిన మంత్రి మాట్లాడుతూ గత నేతలు ప్రజల సమస్యలను పట్టించుకోకుండా విలాసవంతమైన జీవితం గడిపారని కఠినంగా విమర్శించారు. కేసీఆర్ ఇచ్చిన హామీలు గుర్తు చేశారు. దళితులకు 3 ఎకరాల భూమి, అర్హులకె డబుల్ బెడ్రూం ఇళ్లు ఇప్పటివరకు ఇవ్వలేద న్నారు. కమీషన్ల కోసం కట్టడాలు కట్టారని ఆరోపించారు. ఆ పార్టీ కుటుంబ కలహాల చర్చలేకుండా తెలంగాణ ప్రజలు ఒక రోజు గడపడం లేదంటే పరిస్థితి ఎలా ఉందో ఇంకా ఆ పార్టీ నాయకులకు అర్థం కావడంలేదని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత బీఆర్ఎస్ దే అని విమర్శించారు. ఐనప్పటికీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టిందని





చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 హామీల్లో 4 హామీలు నెరవేర్చామని తెలిపారు. ధర్మపురిలో రెండు సంవత్సరాల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. రెండేళ్ల లో ధర్మపురి లో 695 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు 154 ఇందిరమ్మ ఇళ్లకు ముందస్తు నిధులు రూ. 7.7 కోట్లు విడుదల చేశామని చెప్పారు. ముఖ్యమంత్రి సహాయనిధి: 327 మందికి రూ. 93.75 లక్షలు చెక్కుల పంపిణీ చేశామని ,కళ్యాణ లక్ష్మి పథకం కింద 206 పేదలకు రూ. 2.06 కోట్లు మంజూరు అయిందని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా 2,783 మందికి ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించామని 542 రైతులకు రుణ మాఫీ రూ. 4.02 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశామని మంత్రి అన్నారు. 15 కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కోసం ప్రభుత్వం కోటీ 85 లక్షల రూపాయలు మంజూరు చేసిందని ఇంకా అభివృద్ధి జరగలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండిపడ్డారు. ఈ అభివృద్ధి ప్రజలు గమనించే 15వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి వద్లూరి సునిల్ నామినేషన్ ఉపసంహరించుకొని కాంగ్రెస్‌లో చేరారని ఇదే ప్రజా ప్రభుత్వం విజయానికి నిదర్శనమని అన్నారు.మసీద్ రాజేష్ తో పాటు ఇతరులు కూడా కాంగ్రెస్ పార్టీ లో చేరడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల్లో "రెండు మిగిలిన హామీలు నేరవేర్చిన తర్వాతే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు అడుగుతామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనభట్ల దినేష్, వొజ్జల లక్ష్మణ్ , ఇందారపు రామన్న తదితరులు పాల్గొన్నారు

## IN THE COURT OF THE HON'BLE PSCJ CUM CJM COURT, AT: KUSHAIGUDA, MEDCHAL MALKAJGIRI DIST., TELANGANA STATE.

**O.S. No. 944/2025**

**Between:**
Smt. K. AJITHA, D/o. Late Sri. P. Partha Sarathy & 3 others,
**.....Plaintiffs**

AND

**Tahsildar/JSRO, Alwal & All Concerned**
**.....Defendants**

It is hereby informed to **All Concerned** that the above mentioned clients, have filed a suit for declaration as Legal Heirs, in Case O.S. No. 944 of 2025, against the Schedule Open Plot House Property: H. No. 6-1/42, admeasuring 236.0 Sq. Yards, with a built up area of 200 Sq.ft room with ACC roof (Now Dismantled), on Plot No. 42, in Sy. Nos. 80, 82, 83, 84 & 85, situated at SRINIVASA NAGAR COLONY, VALLABHA NAGAR (Tq-old), ALWAL (Village & Mandal), Medchal-Malkajgiri (Dist.), Telangana-bounded by: N-Neighbors House, S-25'ft Rd., E-H.No. 6-1/41 & W-H.No. 6-1/42.

If any person/s or others have any right, objection or claim over the above property, they can attend the above-mentioned Hon'ble Court at the next hearing date on 18.02.2026, at 10.30 a.m. with proof or else, The Hon'ble Court will decide the matter ex-parte. There after no objection or claim will be entertained.

**Sd/- G. SURENDRA,**
Advocate,
Flat No. F-2, 1-120/5/F-2, Plot 5 & 6,
Manikanta Estates, Siri Enclave,
Behind: Vignan School, Nizampet,
Hyderabad-500090, Ph: 9849855221.

## PUBLIC NOTICE

The general public hereby informed that **JALAKANURI SAMBASIVA MANIKANTA S/O.JALAKANURI CHANDRASEKHAR RAJU,** aged about 33 years, Occu : Business, R/o.H. No.8-1-284/OU/411, OU Colony, Golconda, Hyderabad, has approached the Shriram Finance Ltd., Kukatpally Branch, Hyderabad by put his documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person's having any objections, right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **JALAKANURI SAMBASIVA MANIKANTA S/O.JALAKANURI CHANDRASEKHAR RAJU,** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open Plot bearing No,83, an extent of 244.44 Sq. Yds., in Sy.No.56/AA, the Layout venture is named as 'M/s. Chaitanya Constructions' Situated at Ramanthapur Village, Shankarpally Municipality, Shankarpally Mandal, Ranga Reddy Dist., having obtained Layout permission from HMDA Vide Layout Permit.No. 726/LO/Z0SKP/H/2010 and bounded by: **NORTH :** Plot No.82, **SOUTH :** Plot No.84, **EAST**:40 Feet Wide Road, **WEST**: Plot No.74.

**R.Venkateshwar Rao.,**
**Advocate & Panal Advocate of Shriram Finance Ltd.,**
**5-3-29, Ramalayam Temple, Kukatpally, Hyderabad-72,**
**Cell:8519985749, 9391093566.**

# క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు, క్రమశిక్షణ, నాయకత్వ గుణాలను పెంపొందిస్తాయి

**కళాశాల ప్రిన్సిపల్ డా. బండి రాజు**

**జిల్లా స్థాయి యువజన క్రీడోత్సవాల్లో మల్కాజిగిరి డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ**




**మల్కాజిగిరి, జనవరి 31(నినాదం) :** క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ గుణాలను పెంపొందిస్తాయని కళాశాల ప్రిన్సిపల్ డా. బండి రాజు అన్నారు. మేడ్చల్ జిల్లా కండ్లకోయ లోని సి ఎం ఆర్ మైదానంలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి యువజన క్రీడోత్సవాల్లో మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ ప్రదర్శించి బహుమతులు కైవసం చేసుకున్నారు. వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొన్న కళాశాల విద్యార్థులు తమ సామర్థ్యాన్ని చాటుతూ కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. ఈ పోటీల్లో వాలీబాల్ (పురుషులు) విభాగంలో మల్కాజిగిరి జట్టు ప్రథమ బహుమతి సాధించగా, కబడ్డీ (మహిళలు) విభాగంలో ద్వితీయ స్థానం దక్కించుకుంది. వ్యక్తిగత విభాగాల్లో షాట్‌పుట్‌లో విజయ్ (బి.ఏ) తృతీయ బహుమతిని పొందారు. విజేతలకు జిల్లా యువజనాధికారి కె. ఐజయ్య చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. బండి రాజు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమని తెలిపారు.
క్రీడల కమిటీ సమన్వయకర్త డా. ఎడ్ల ప్రదీప్, అధ్యాపక బృందం విజేతలైన విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి పోటీల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సాధించిన ఈ విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని వైస్ ప్రిన్సిపాల్ డా పి. అడవి రాజు, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు.




# పెద్దవారికేనా ఓదార్పు.. పేదవారికి తప్పద నిట్టూర్పు

**పుట్టెడు దుఃఖం లో ఉన్న అనూష కుటుంభం ఆపన్న హస్తం కోసం ఎదురు చూపు**

**మైనర్ బాలిక ప్రాణం ఖరీదు 80 వేల రూపాయలేనా**

**వికారాబాద్, జనవరి 31(నినాదం ):** పెద్ద వారికి చి మకుట్టిన ఓదార్పు లభిస్తుంది. పేదవారి ప్రాణాలు పోయినా నేటికి వారికి ఓదార్పు లభించటం లేదంటే మానవత్వం నిద్రావస్థలో ఉందని సరిపెట్టుకోవాల్సిందేనని జిల్లా లో ఇటీవల జరిగిన ఓ యాదార్థ ఘటన నిదర్శణంగా నిలిచింది. జిల్లా పరిధిలోని తాండూర్ నియోజకవర్గం, పెద్దేముల్ మండలం చైతన్య నగర్ గ్రామానికి చెందిన మాదాసు కిష్టప్ప చెంచు సామాజికవర్గం కుటుంబం భార్య లక్ష్మి, పెద్ద కూతురు అనూష( 15) గోవర్ధన్ 7) నాగమణి (4)లతో చేవెళ్ళ నియోజకవర్గం వర్గం నవాబుపేట మండలం ముబారక్ పూర్ గ్రామానికి ఉపాధి కోసం వలస వచ్చి గ్రామానికి చెందిన అంత మోళ్ల దయాకర్ రెడ్డి వద్ద పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 28న కిష్టప్ప పెద్దకూతురు అనూష (15) పొలానికి వెళుతున్న ట్రాక్టర్ అదుపు తప్పి పడిపోవడనతో అనూష క్రింద పడిపోయి అక్కడికి అక్కడే మృతి చెందిన విషయం విధితమే ఈ ఘటనకు సంబంధించిన నిజాలను పూర్తిగా తారు మారు చేసి నిరుపేద కిష్టప్ప కుటుంబానికి తీరని అన్యాయం చేసినట్లు వారి ఆవేదనను బట్టి స్పష్టమవుతోంది. శనివారం వారి గ్రామానికి వెళ్ళి వారిని కదిలిస్తే అసలు నిజాలు వెలుగు చూశాయి. ట్రాక్టర్ నడిపింది అవగాహన లేని గోపి అని ఆయన కు ట్రాక్టర్ నడపటం సక్రమంగా రాదని తెలిసి కూడా యజమాని ప్రోత్సహించడంతోనే ప్రమాదం జరిగిందని అనూష తండ్రి కిష్టప్ప కన్నీరు మున్నీరుగా విలపిస్తూ చెప్పారు. బలవంతంగా తనకూతురును ట్రాక్టర్ పై తీసుకువెళ్ళి పరోక్షంగా చంపేశారని తల్లీ లక్ష్మి గుండెలు పగిలేలా రోదిస్తూ తెలిపారు. పుష్ప వతి శుభకార్యం ముగించుకుని వారం తిరగక ముందే కడుపు కోతకు గురి చేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో చేతికొచ్చిన బిడ్డను దూరం చేసుకుని దిక్కులేని పక్షుల్లా జీవశ్చవాలుగా దిన దిన గండంగా జీవిస్తున్నామని అన్నారు. మాకూతురు మరణానికి మరణ శాసనం వ్రాసిన యజమానులు కంటి తుడుపు చర్యల్లో భాగంగా ప్రాణం ఖరీదు 80 వేల రూపాయలతో మమ్మల్ని కొన్నారని వారు బోరుమన్నారు. ఇప్పటి వరకు ఏ నాయకుడు కానీ, ఏ అధికారి కానీ, ఒక్క మానవతావాధి పలకరించిన పాపాన పోలేదని లక్ష్మి అన్నారు. భర్త ఆరోగ్యం భాగులేదని కూతురు అనూష మాకు ఆసరా అవుతుందని భావించామని దేవుడి మాకు అన్యాయం చేసి రెక్కలు విరిచివేశాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. భర్త ఆరోగ్యం భాగులేక, ఉన్న పిల్లలు చిన్నవారని ఎట్ల జీవనం సాగించాలో తెలియడం లేదని ఆమె కన్నీటి పర్యాంతమయ్యారు.



ప్రభుత్వం ఆదుకోకపోతే మాగతి అదోగతి అవుతుందని ఆమె అన్నారు.

**అనూష మృతికి భాధ్యత వహించాలి : సర్పంచ్ శ్రీనివాస్**

చైతన్య నగర్ కు చెందిన అనూష మృతికి పూర్తి భాధ్యత ను యజమాని దయాకర్ రెడ్డి వహించాల్సిన అవసరం ఉన్నదని చైతన్య నగర్ సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు. చెంచు సామాజిక వర్గానికి చెందిన మాపై దయాకర్ రెడ్డి దురుసుగా మాట్లాడం జరిగిందని దిక్కున్న చోట చెప్పుకోమని మొహం మీద చెప్పటం సరైనది కాదని నిజాలను దాచి ప్రాణానికి 80 వేల ఖరీదు కట్టడం శోచనీయమని అన్నారు. మాగోడు చెప్పుకునేందుకు అవకాశం లభించలేదని ఆయన విచారకరం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అనూష మృతికి భాధ్యత వహించి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అదే విధంగా ప్రభుత్వం కూడా ఆదుకోవాలని అన్నారు.


**కిష్టప్ప కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : అంబేద్కర్ ప్రజాసంఘం నాయకుడు వెంకటేష్**

చైతన్య నగర్ గ్రామానికి చెందిన కిష్టప్ప కుటుంబానికి తీరని అన్యాయం జరిగింది. ఇప్పటి వరకు కుటుంబాన్ని పరామార్శించిన దాఖాలు లేకపోవడం భాదాకారం. అనూష మృతి చెందిన నేపథ్యంలో కుటుంబ సభ్యులతో పనిచేయించుకున్న యజమాని దయాకర్ రెడ్డి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించారని ప్రమాదానికి భాధ్యత వహించాలని అన్నారు. నిజాలను దాచిపెట్టి కిష్టప్ప నిరుపేద కుటుంబానికి అన్యాయం చేయడం సమచితం కాదని అన్నారు. చెంచు సామాజిక వర్గానికి చెందిన కుటుంబమని నాయకులు, అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ప్రభుత్వం ఆదుకోవాలని, అధికారులు, ప్రజా ప్రతి నిధులు, దాతలు ఆదుకోవాలని కోరారు. కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.

# డివిజన్ అభివృద్ధికి బడ్జెట్‌ను శాంక్షన్ చెయ్యాలని కోరుతూ కమిషనర్ శ్రీకర్ణన్‌కు కార్పొరేటర్ రాజ్యలక్ష్మి వినతి

**జిహెచ్ఎంసి కౌన్సిల్ లో డివిజన్ లోని పలు సమస్యలపై మాట్లాడిన కార్పొరేటర్ క్యానం రాజలక్ష్మి**





**మల్కాజిగిరి, జనవరి 31(నినాదం) :** మురుగు నీటి సమస్య పరిష్కారానికి ఆర్ సి సి పైప్ లైన్ చేసినందువల్ల దీన్ దయాల్ నగర్ ప్రధాన రహదారి గుంటలు గా మారడంతో ప్రజలకు ఇబ్బందికరంగా మారినందువల్ల కొత్త సీసీ రోడ్డు, వినాయక్‌నగర్‌లో కమ్యూనిటీ హాల్, బస్తి దవాఖాన బిల్డింగ్ పూర్తి చేయుటకు, కాకతీయనగర్‌లోని గౌరీశంకర్ అపార్ట్‌మెంట్స్ నుండి దీన్‌దయాళ్‌నగర్ విగ్రహం వరకు ఫుట్‌పాత్ తొలగింపు, రోడ్డు పునరుద్ధరణ కోసం బడ్జెట్ శాంక్షన్ చేయాలని కోరుతూ శనివారం జిహెచ్ఎంసి కౌన్సిల్ బడ్జెట్ సమావేశం లో డివిజన్ లోని పలు సమస్యలపై మాట్లాడిన అనంతరం వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, నేరేడ్ మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి తో కలిసి జిహెచ్ఎంసి కమిషనర్ శ్రీ కర్ణన్ ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం ను వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ తాను పెట్టిన ప్రతిపాదనలను ఆమోదించారని, పైన పేర్కొన్న ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ, శాంక్షన్ చెయ్యాలని జోనల్ కమిషనర్ తో మాట్లాడతానని చెప్పినట్లు తెలిపారు.

# నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తన లక్ష్యం

**ఎల్ఓసి పత్రాలు అందజేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 31( నినాదం):** పేద రోగికి అండగా నిలుస్తూ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తన లక్ష్యమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు.శనివారం అర్హులైన వారికి ఎల్ఓసి ధన్‌పాల్ సూర్యనారాయణ ఎల్ఓసి పత్రాలను అందజేశారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన గౌతమ్ నగర్ నివాసి షేక్ బాబు మియా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ, హైదరాబాద్‌లోని నిమ్స్ , పంజాగుట్ట ఆసుపత్రిలో అత్యవసర శస్త్రచికిత్స చేయించుకున్నారు. దీంతో బాధితుడికి బ్రౌన్ శస్త్రచికిత్స, కొలొస్టోమీ, దీర్ఘకాల ఐసీయూ చికిత్స, రక్త మార్పిడి వంటి వైద్య సేవల కోసం సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చు అవుతుండటంతో, ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది.ఈ నేపథ్యంలో, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే మానవతా దృక్పథంతో స్పందించి సదరు పేద రోగికి ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) ద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి



పత్రం సమర్పించారు. పార్టీలకతీతంగా ప్రజల ప్రాణాలను కాపాడడమే తన కర్తవ్యమని ఎమ్మెల్యే పేర్కొంటూ, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రోగికి తక్షణ సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు సర్వం సిద్ధం

**సీసీ కెమెరాలతో పర్యవేక్షణ.. జిల్లా ఇంటర్ విద్యా అధికారి**

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 31 (నినాదం):** 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించేందుకు జిల్లాలో 57 పరీక్ష కేంద్రాల్లో సర్వం సిద్ధం చేసినట్లు ఇంటర్ విద్యాధికారి తిరుమలపుడి రవికుమార్ అన్నారు. శనివారం నిజామాబాద్ ఖిల్లా బాలుర జూనియర్ కళాశాలలో చీఫ్ సూపరిండెంట్లు, కళాశాలలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 2వ తేదీ నుండి 21వ తేదీ వరకు విడతల వారీగా ప్రయోగ పరీక్షలు జరుగుతాయని తెలియజేశారు. అన్ని ప్రయోగ పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘా, అధికారుల పర్యవేక్షణలోనే పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంటర్ విద్య ఇంటిగ్రేటెడ్ పోర్టల్ లాగిన్ ద్వారా పని చేయాల్సి ఉంటుందనన్నారు. ఇంటర్ బోర్డు నియమ నిబంధనల మేరకే ప్రతి ఒక్కరు పని చేయాల్సి ఉంటుందని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థిని, విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని అన్నారు. ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే జిల్లా ఇంటర్ పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులను సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా ఇంటర్



విద్యా కార్యాలయంలో పరీక్షలు నిర్వహణ కమిటీ సభ్యులు, ప్రయోగ పరీక్షలు నిర్వహిస్తున్న కళాశాలల ప్రిన్సిపాల్ లు, చీఫ్ సూపరిండెంట్ లకు అన్ని అంశాల్లో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు కౌసర్ పాషా, నుస్రత్ జహాన్, రజియా సుల్తానా, బాలుర కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ యమున, విషయ నిపుణులైన ప్రిన్సిపాల్ లు, చిన్నయ్య, బుద్ధిరాజ్ తో పాటు జిల్లాలోని అన్ని ప్రయోగ పరీక్షల కేంద్రాల చీఫ్ సూపరిండెంట్ లు, ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత పనుల పూర్తిపై వేగం పెంచాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**జిల్లాలో కీలక అభివృద్ధి పనులపై అధికారులతో కలెక్టర్ సమీక్ష**

**ఖమ్మం ప్రతినిధి, జనవరి 31:(నినాదం) :** ప్రభుత్వ ప్రాధాన్యత పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి దళిత బంధు, మెప్మా, సోలార్ పవర్ ప్లాంట్లు, టూరిజం, భూసేకరణ, ఇందిరమ్మ మహిళా డెయిరీ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, అక్షయపాత్ర, ప్రభుత్వ కళాశాలల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో చేపడుతున్న ప్రాధాన్యత పనులు వ్యక్తిగత శ్రద్ధతో త్వరిత గతిన పూర్తయ్యేలా చర్యలు తీసు కోవాలన్నారు. దళిత బంధు యూ నిట్ల పెండింగ్ విడుదలను పూర్తి చేయాలని, డైవర్ట్ అయిన యూని ట్లపై చర్యలను వేగవంతం చేయా లని సూచించారు. మధిర నియో జకవర్గంలో మెప్మా కార్యకలాపాలు విస్తరించాలని, కొత్తగా 200 పట్టణ స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి, 2,000 మంది కొత్త సభ్యులను చేర్పించాలన్నారు. మధిరలో శిక్షణా కేంద్రం ఏర్పాటుకు స్థల గుర్తింపు చేయాలని, బల్క్‌గా యూనిట్ల తయారీకి ఏజెన్సీతో టైఅప్ కావాలని తెలిపారు. వారా నికి ఒకసారి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.ఎర్రుపాలెం మండలం రాజుపాలెం, కల్లూరు మండలం చిన్న కోరుకోండిలో ఏర్పాటు చేస్తు న్న ఒక మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, మహిళా దినోత్సవం మార్చి 8లోపు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఖమ్మం లేక్ వ్యూ క్లబ్ పనులు వేగవంతం చేయాలని తెలిపారు.జమలాపురం పర్యాటక అభివృద్ధి పనుల్లో చైన్ లింక్ ఫెన్సింగ్ జరుగుతుందని, ప్రొటెక్షన్ వాల్, సెక్యూరిటీ క్యాబిన్, టికెట్ కౌంటర్, చిల్డ్రన్ ప్లే ఏరియా, అడ్వెంచర్ పార్క్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. బౌద్ధ స్థూపం పనులు వేగవంతం చేయాలని, స్థూపం పరిసరాల్లో పర్యాటకుల ఆకర్షణకు బాలస ముద్రం చెరువులో బోటింగ్, బండ్ అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. మెడిటేషన్ కేంద్రంతో బౌద్ధ స్థూ పాన్ని చారిత్రక, ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్నారు. గుర్రాలపాడు అసంపూర్తి డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద కమర్షియల్ కాంప్లెక్స్, హెల్త్ సబ్ సెంటర్, చిల్డ్రె న్స్ పార్క్ ఏర్పాటుకు ప్రతిపాద నలు చేయాలని సూచించారు. హరిత హోటల్ నిర్మాణానికి స్థల గుర్తింపు చేయాలని, రాయపట్నం హై లెవల్ బ్రిడ్జ్, మధిర ఓఆర్ఆర్, వైరా డంపింగ్ యార్డుకు భూసే కరణను పూర్తి చేయాలని ఆదేశిం చారు.ఇందిరమ్మ మహిళా డెయిరీ ఏర్పాటుకు మిగిలిన చర్యలను వేగవంతం చేయాలని, పాలకు మెరుగైన ధర వచ్చేలా హెరిటేజ్, మదర్, అమూల్ డెయిరీలతో సంప్రదింపులు చేయాలని



తెలి పారు. మరో విడత గేదెల కొను గోలు ప్రక్రియ చేపట్టాలని, ఇజిఎస్ ద్వారా క్యాటిల్ షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించా రు. బిఎంసీయూల ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.తెలంగాణ మోడల్ స్కూళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, స్కూళ్ల నమూనా, ఖ ర్చు వివరాలతో ప్రణాళిక రూపొం దించాలని చెప్పారు. 12 స్కూళ్ల అభివృద్ధిలో భాగంగా స్థల లభ్యత, అవసరమైన సౌకర్యాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అక్షయపాత్ర ద్వారా హైజనిక్ ఆహారం అందుతుందని పేర్కొం టూ, సెంట్రలైజ్డ్ కిచెన్ల ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలని తెలిపారు.
మధిర డిగ్రీ కళాశాల, సిరిపురం ఐటీఐ, సిరిపురం ప్రభుత్వ జూని యర్ కళాశాల, మధిర, బని గండ్లపాడు జూనియర్ కళాశాలల భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, మరమ్మతులకు మం జూరైన నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాల్లో వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల్లో పనులు వెంటనే ప్రారంభించాలని, మిగిలిన చోట్ల పురోగతిని వేగవంతం చేయాలని తెలిపారు. పూర్తైన పనుల రికా ర్డులు నమోదు చేసి, బిల్లుల చెల్లింపులకు వెంటనే ప్రతిపాద నలు సమర్పించాలని అన్నారు. కెజిబివి స్కూళ్లకు పెయింటింగ్ చేయాలని ఆదేశించారు. ప్రాధాన్యత పనులపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి, రోజువారీగా పనుల పురోగతిని సమీక్షించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఎస్డీసి రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డీఈఓ చైతన్య జైని, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్ బాబు, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, అటవీ అభివృద్ధి అధికారిణి మంజుల, డీఆర్డీఓ శ్రీరామ్, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, విద్యాశాఖ ఈఈ బుగ్గయ్య, పీఆర్ ఈఈ మహేష్ బాబు, ఐటీఐ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాయుద్ధనౌక గద్దర్ జయంతి వేడుకలు



**అల్వాల్, జనవరి 31 (నినాదం) :** ప్రజా యుద్ధం నౌక గద్దర్ గారి 78వ జయంతి సందర్భంగా యాదమ్మ నగర్ లో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాము, స్వామి , సురేష్ రజక రమేష్ గంపల మహమూద్ ఎస్సీ ఎస్టీ మెంబర్ శరణ్ గిరి దుంపల పాల్గొన్నారు

# ఎన్‌సీసీ విద్యార్థులకు మౌఖిక పరీక్షలు



**సూర్యాపేట ప్రతినిధి జనవరి 31 (నినాదం) :** పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళా శాలలో 31 బెటాలియన్ సుబే దార్ మేజర్ ఎం. మాధవరావు ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన వల్లాల, ఇమాంపేట, అనాజిపురం, నకిరేకల్ పట్టణానికి చెందిన ఏవీఎం కళాశాలలకు చెందిన ఎన్ సి సి విద్యార్థులకు మౌఖిక పరీక్షలను నిర్వహించారు. విద్యార్థులకు డ్రిల్ ,వెపన్, మ్యాప్ రీడింగ్, ఫీల్డ్ క్రాఫ్ట్, బాటిల్ క్రాఫ్ట్ లలో శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి . వెంకటేశులు మాట్లాడుతూ ఎ సర్టిఫికెట్ కు సంబంధించి ఎన్ సి సి విద్యార్థులకు ఆదివారం కళాశాలలో పరీక్ష నిర్వహిస్తున్నామని కేటాయించిన సమయానికి విద్యార్థులు పరీక్షకు హాజరుకావాలని సూచించారు. ఎన్ సి సి లో చేరడం ద్వారా క్రమశిక్షణ దేశభక్తి అలవరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి ఆఫీసర్లు, నాయక్ సుబేదార్ చంద్రవీర్ ,గుండ గాని రాజయ్య, బి. సత్యనారాయణ ,శంకర్ ఎన్ సి సి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేవదేవుడికి అపచారం చేసి అబద్ధాలా..

**కల్తీ జరగలేదని ఇంకా దబాయింపులా**
**వైసిపి మూల్యం చెల్లించుకోక తప్పదు**
**సంబరాలు చేసుకోవడంపై**
**మండిపడ్డ మంత్రి కేశవ్**



**అమరావతి, జనవరి31(నినాదం):** కోట్లాదిమంది హిందువుల నమ్మకాన్ని దెబ్బతీసి, కల్తీ నెయ్యితో లడ్డూలను తయారు చేయించి అక్రమాలకు పాల్పడ్డ వైకాపాను దేవుడు కూడా క్షమించడని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. దేవుడి మీద వారికి విశ్వాసం లేకపోవచ్చుగానీ, భక్తులుగా మాకు విశ్వాసం ఉందని అన్నారు. టీటీడీ లడ్డూ కల్తీ వ్యవహారంలో వైసీపీకి ఎలాంటి క్లీన్ చిట్ రాలేదని పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. వైసీపీ తమకు క్లీన్ చిట్ వచ్చినట్లు చేసుకుంటున్న ప్రచారం పూర్తిగా అసత్యమని, దేవదేవుడి విషయంలో పాపం చేసి సంబరాలు చేసుకోవడానికి ఆ పార్టీ నేతలకు సిగ్గుండాలని విమర్శించారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం స్వామివారి లడ్డూ పవిత్రతను కాపాడేందుకు అనేక పకడ్బందీ నిబంధనలు పెట్టిందని.. కానీ, వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ నిబంధనలను సడలించి కల్తీకి బీజం వేసిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే 2022లో సీఎఫ్‌టీఆర్ఐ నెయ్యి పేరిట సరఫరా అయిన పదార్థాల్లో జంతు అవశేషాలు ఉన్నాయని నిర్ధారించిందని.. ఆ నివేదికను నాటి వైసీపీ ప్రభుత్వం తొక్కిపెట్టడంతో పాటు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రి విమర్శించారు. దేవుడి ప్రసాదానికి ముడిసరకు పంపిణీని ఆర్థిక అంశంగా మాత్రమే గత పాలకులు చూశారన్నారు. వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్నకు హవాలా మార్గంలో వచ్చిన డబ్బు ఎవరెవరికి వెళ్లిందో తేలాల్సి ఉందన్నారు. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక ల్యాబ్ అయిన ఎన్‌డీడీబీ నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు జంతు అవశేషాలు ఉన్నాయని నిర్ధారణ చేసిన అంశాన్నే సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారని.. ఇదే విషయం సిట్ అనుబంధ ఛార్జ్ షీట్ 35వ పేజీలో స్పష్టంగా ఉందని మంత్రి వివరించారు. వైసీపీ చెబుతున్నట్లుగా క్లీన్ చిట్ ఎక్కడ వచ్చిందో వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని పయ్యావుల కేశవ్ డిమాండ్ చేశారు. చేసిన తప్పుకు క్షమాపణలు కోరాల్సింది పోయి, తప్పే జరగనట్లు ప్రజలను మోసం చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. చేసిన పాపానికి సిగ్గుతో తలదించు కోవాల్సింది పోయి అసత్యాలు ప్రచారం చేస్తారా అంటూ ÷ర్ అయ్యారు. జరుగుతున్న విపరీత ప్రచారాలు చూసి తట్టుకోలేకే వాస్తవాలను ప్రజల ముందు పెడుతున్నామే తప్ప.. తిరుమల శ్రీవారి విషయంలో రాజకీయం చేసే ఉద్దేశం తమకు లేదని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. క్లీన్‌చీట్ అంటూ ఆ పార్టీ చేసుకునేది అసత్య ప్రచారమని మండిపడ్డారు. లడ్డూ పవిత్రతను కాపాడేందుకు తెదేపా ప్రభుత్వం అనేక నిబంధనలు ప్రవేశపెట్టింది. వైకాపా ప్రభుత్వం వచ్చాక నిబంధనలు సడలించి కల్తీకి బీజం వేసింది. కల్తీ నెయ్యి వ్యవహారాన్ని సీఎం చంద్రబాబు అంత తేలిగ్గా వదలిపెట్టరు. ఈ వ్యవహారాన్ని నడిపించిన వారెవరో తేలాల్సిందే. సీఎం కుప్పం పర్యటన అనంతరం కఠిన చర్యలు తీసుకుంటారు. తిరుమలలో ప్రక్షాళన కొనసాగాల్సిందే. కల్తీ నెయ్యి వ్యవహారంలో ఇంకా చాలా అంశాలు బయటకు రావాల్సి ఉంది. నెయ్యి కల్తీ జరిగిందని 2022లోనే తేల్చారు. ఆ నివేదికను తొక్కిపెట్టి అప్పటి వైకాపా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎందుకు చర్యలు తీసుకోలేదో ఆ పార్టీ సమాధానం చెప్పాలి. దేవదేవుడి పట్ల వారికి నమ్మకం లేదనుకోవాలా? అని మంత్రి పయ్యావుల అన్నారు.

# స్వయంగా పింఛన్లు అందజేసిన సీఎం చంద్రబాబు



**అమరావతి, జనవరి31(నినాదం):** ఏపీ రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో పర్యటిస్తూ పేదల సంక్షేమం పట్ల తనకున్న నిబద్ధతను చాటుకున్నారు. రెండో రోజు పర్యటనలో భాగంగా నేడు కుప్పం నియోజకవర్గంలోని గుడిపల్లి మండలం బెగ్గిలిపల్లె గ్రామంలో జరిగిన 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొన్నారు. నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి యోగక్షేమాలను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మునెమ్మ అనే వృద్ధురాలికి వృద్ధాప్య పింఛను, చిన్నతాయమ్మ అనే మహిళకు వితంతు పింఛను, అలాగే వెంకటరామప్పకు వృద్ధాప్య పింఛనును ఆయన స్వయంగా అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను ఈ సందర్భంగా అడిగారు. అదే విధంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీఎం స్వయంగా తమ గడప వద్దకు వచ్చి పింఛను అందించడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. కుప్పం పర్యటనలో భాగంగా ఆయన కేవలం పింఛన్ల పంపిణీకే పరిమితం కాకుండా, 5,555 ఈ-సైకిళ్లను పంపిణీ చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించడంతో పాటు పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు.

# ఎక్కువ తింటే నష్టమే..

**ఆరోగ్యంపై సీఎం చంద్రబాబు**



**అమరావతి, జనవరి31(నినాదం):** ఎక్కువ తిండి తినడం వల్ల లాభం లేదని, నష్టమే కలుగుతుందని సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. కుప్పం పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. మనిషి జన్మ 120, 130 సంవత్సరాలు ఉంటుందని అన్నారు. కానీ 120 సంవత్సరాల్లో తినాల్సిన తిండి 30 ఏళ్లలోనే తింటున్నారని చెప్పారు. దానివల్ల అజీర్తి, షుగర్ లాంటి సమస్యలు వస్తున్నాయని అన్నారు. కాబట్టి మితంగా తినడం అలవాటు చేసుకోవాలని అన్నారు. తినే ఆహారంలో పౌష్టికాహారం ఉండేలా చూసుకోవాలని చెప్పారు. అంతేకాకుండా కుప్పంలో కాలుష్యం ఉండదని అన్నారు. పొల్యూషన్ లేకుండా చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బయట వాళ్లు ఎవరైనా ఎక్కువ రోజులు బతకాలి అనుకుంటే నేరుగా వచ్చి కుప్పంలో స్థిరపడే పరిస్థితి వస్తుందని అన్నారు. అలాంటి ప్రాంతంగా కుప్పంను తయారు చేస్తామని అన్నారు.

# గ్రూప్ వన్‌లోనూ సత్తా చాటిన సురేశ్

**అన్నమయ్య, జనవరి31(నినాదం):** గ్రూప్-2 ఫలితాల్లో సత్తా చాటిన సురేష్ అనే యువకుడు శుక్రవారం రాత్రి విడుదలైన గ్రూప్-వన్ ఫలితా ల్లోనూ విజయకేతనం ఎగురవేశారు. అన్నమయ్య జిల్లా పెద్దతిప్పసముద్రం మండలం రాపూరివాండ్లపల్లి పంచాయతీ కొత్తపల్లికి చెందిన యదశంద్రం సిద్ధప్ప, సిద్ధమ్మ దంపతుల కుమారుడు సురేష్. ఈయన గత ప్రభుత్వంలో సచివాలయ కార్యదర్శిగా ఎంపిక య్యారు. ఆ ఉద్యోగం చేస్తూనే గ్రూప్ పరీక్షలకు సిద్ధమయ్యారు. తొలుత గ్రూప్-2 పరీక్షలు రాసి డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికయ్యారు. అలాగే గ్రూప్-1 పరీక్షలూ రాసిన సురేష్ విజయం సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యారు.

# వందశాతం ఇంటిపన్ను వసూలు

**గ్రామకార్యదర్శిని అభినందించిన అధికారులు**

**కోనసీమ, జనవరి31(నినాదం):** గ్రామపంచాయతీ ఇంటి పన్నుల వసూళ్లలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ఆ శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ చెల్లింపు విధానం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ప్రతి ఇంటి యజమానికి ఒక ప్రత్యేక అసెస్మెంట్ నెంబర్ కేటాయించి నేరుగా చెల్లింపు జరిపే ఈ విధానం 2025- 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టారు. అయితే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలంలోని నవాబుపేట గ్రామం నూరు శాతం ఆన్ లైన్ లో పన్నులు వసూలు చేసి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. గ్రామం చిన్నదైనప్పటికీ అందర్నీ ఒప్పించి ఇలా వసూలు చేయగలిగారు. ఆ గ్రామ పంచాయతీ గ్రేడ్-4 కార్యదర్శి వాతాడ హనుమ ఈ పన్నుల వసూళ్ళలో కీలక పాత్ర పోషించారు. 318 ఇళ్లు గల ఆ గ్రామంలో ఈ ఏడాది ఇంటిపన్ను డిమాండ్ రూ.2,06,560 కాగా అంతకు ముందు సంవత్సరాల బకాయిలు మరో రూ. 52,711 ఉన్నాయి. మొత్తం ఈ సొమ్ము రూ.2,59,271 లను జనవరి 8 నాటికే వసూళ్లు చేశారు. అందుకనే గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆ గ్రామాన్ని ఉత్తమ పంచాయతీగా ఎంపిక చేసారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ చేతుల మీదుగా పంచాయతీ కార్యదర్శి హనుమ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. అయితే ఆ గ్రామ సర్పంచ్ సూరంపూడి ముత్యాలమ్మ ఈనెల 6న అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఉప సర్పంచ్ నూకపెయ్య సురేఖకు ఇంచార్జ్ సర్పంచ్ బాధ్యతలు ఇవ్వనున్నారు. ఇది ఇలా ఉండగా నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేసి జిల్లాకే ఆదర్శంగా నిలిచిన పంచాయతీ కార్యదర్శి హనుమను ఉపసర్పంచ్ సురేఖతో పాటు మాజీ సర్పంచ్ బక్కా గురుచంద్ర స్వరూప్, మాజీ ఉప సర్పంచ్ నామాల సత్తిబాబు, నేత సూరంపూడి ఆనంద్, ఎంపీడీవో ఏ.రాజు,డిప్యూటీ ఎంపిడివొ(జిఎస్‌డబ్ల్యుఎస్) ఎస్.వీర్రాజు, తదితరులు శనివారం అభినందించారు.

# దర్శి మున్సిపల్ కమిషనర్ ఇంట్లో ఏసీబీ సోదాలు



**ఒంగోలు, జనవరి31(నినాదం):** ప్రకాశం జిల్లా దర్శి మున్సిపల్ కమిషనర్ యాదల మహేశ్వర రావు ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. శనివారం తెల్లవారుజామున 4 గంటల నుంచి ఏసీబీ సోదాలు చేపట్టింది. దర్శి, నరసరావుపేటలోని మహేశ్వర రావు ఇళ్లలో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. అలాగే ఆయన బంధువులు, స్నేహితుల నివాసాల్లోనూ సోదాలు చేపట్టారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడగట్టుకున్నారని మున్సిపల్ కమిషనర్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే సోదాలు కొనసాగుతున్నాయి. దర్శి, నరసరావుపేట, గుంటూరు, వినుకొండ, సత్తెనపల్లి ప్రాంతాల్లో ఆరు ప్రత్యేక బృందాలతో ఏకకాలంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు ఏసీబీ అధికారులు. ఈ సోదాల్లో పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ డాక్యుమెంట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. మహేశ్వర రావు ఎంత మొత్తంలో అక్రమార్జన చేశారన్న వివరాలను ఏసీబీ అధికారులు వెలువరించే అవకాశముంది.

**గ్రూప్ వన్‌లో విజయం సాధించిన హెడ్ కానిస్టేబుల్ కూతురు**

**భీమవరం, జనవరి31(నినాదం):** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన గురుజు లక్ష్మీ అంజన గ్రూప్ 1 లో విజయం సాధించి డిఎస్పీ గా ఎంపికయ్యారు. తండ్రి దివాకర్ హెడ్ కానిస్టేబుల్ గా ప్రస్తుతం భీమవరం రూరల్ సర్కిల్ కార్యాలయంలో రైటర్ గా పని చేస్తున్నారు. తల్లి హేమలత ప్రైవేట్ కళాశాలలో పనిచేస్తున్నారు. అంజన భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేసి సివిల్స్ కు శిక్షణ పొందుతున్నారు. గతంలో ఇంటర్వ్యూ వరకు వెళ్లి 13 మార్కుల తేడాతో అవకాశం కోల్పోయారు. అయినా పట్టుదలతో ఇప్పుడు గ్రూప్ 1 లో విజయం సాధించారు. తను పనిచేసే పోలీస్ శాఖలో కుమార్తె డిఎస్పీ గా ఎంపిక కావడం పట్ల దివాకర్ అమితానందం వ్యక్తం చేస్తున్నారు. ఈమెను పలువురు పోలీసు అధికారులు అభినందిస్తున్నారు.

# గుంటూరులో ఉద్రిక్తత..

**అంబటికి నిరసన సెగ**



**గుంటూరు, జనవరి31(నినాదం):** తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ ఆరోపణల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వాతావరణం వేడెక్కింది. శనివారం గుంటూరు జిల్లాలో మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబు పర్యటన సందర్భంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. 'పాప ప్రక్షాళన' పేరుతో వైసీపీ తలపెట్టిన పూజా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న అంబటిని కూటమి నేతలు, కార్యకర్తలు అడ్డుకోవడంతో గోరంట్ల ప్రాంతం కాసేపు రణరంగాన్ని తలపించింది.

**సీఎంపై అనుచిత వ్యాఖ్యలు..**

తిరుమల లడ్డూ వ్యవహారంపై నిరసనగా, వైసీపీ పిలుపునిచ్చిన ఆలయాల్లో పూజా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అంబటి రాంబాబు శనివారం గోరంట్లకు బయలుదేరారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. అంబటి వాహనం రాగానే రోడ్డుపై బైఠాయించి అడ్డుకున్నారు. పరిస్థితి చేయి దాటుతుండటంతో పోలీసులు రంగప్రవేశం చేసి చెదరగొట్టే ప్రయత్నం చేశారు. ఈ గందరగోళం మధ్య వాహనంలో ఉన్న అంబటి రాంబాబు తీవ్ర అసహనానికి గురయ్యారు. ఆవేశంతో ఊగిపోతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై దుర్భాషలాడటం, అనుచిత వ్యాఖ్యలు చేయడం కలకలం రేపింది. అంబటి ఈ ఘటనపై అంబటి రాంబాబు పోలీసుల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ నిర్వీర్యమైందని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి పనిచేస్తోందని ఆరోపించారు. "ఇది ముమ్మాటికీ పక్కా ప్లాన్ ప్రకారం జరిగిన దాడి. కూటమి కార్యకర్తలు చేతుల్లో కర్రలు, రాడ్లు పట్టుకుని స్వైర విహారం చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు? చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులు.. టీడీపీ ఫ్లెక్సీలకు కాపలా కాస్తున్నారు. చంద్రబాబు కావాలనే రాష్ట్రంలో అరాచక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు హేయం' అని అంబటి మండిపడ్డారు.

# అంతర్జాతీయ ఎర్ర చందనం స్మగ్లర్ మహమ్మద్ అరెస్ట్



**తిరుపతి, జనవరి31(నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్ర చందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఎర్ర చందన అక్రమ రవాణా నిరోధక దళం ముందుకు సాగుతోంది. దళం హెడ్ ఎస్పీ సుబ్బారాయుడు మార్గదర్శకత్వంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కఠిన చర్యలు తీసుకొంటోంది. ఒక వైపు ఎర్ర చందనం అక్రమ రవాణాని అరికట్టడం కోసం నిరంతరం చర్యలు చేపడుతూనే మరో వైపు జాతీయ, అంతర్జాతీయ స్మగ్లర్ల పైన ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. దానితోపాటు పాత కేసులలో పరారీలో ఉన్న స్మగ్లర్లను అరెస్ట్ చేయడం కోసం ప్రత్యేక బృందాలను అధికారులు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా మొహమ్మద్ ముజామిల్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. లైసెన్స్ పేరుతో ఎర్రచందనము దుంగలను చైనాకు ఎగుమతి చేస్తున్నాడని, శేషాచల అడవులలో నరికిన ఎర్రచందనము దుంగలను అక్రమ రవాణా చేస్తున్నాడని పోలీసులు పేర్కొన్నారు. అంతేకాకుండా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలు కేసులలో ముద్దాయిగా ఉండి, పరారీలో ఉన్నాడన్నారు. ముందస్తు ప్రణాళికతో పరారీలో ఉన్న అంతర్జాతీయ ఎర్ర చందనం స్మగ్లర్ మొహమ్మద్ ముజామిల్ ను జతీ. చీశీ. 60/2025 కేసులో శనివారం తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ మండలం, చిత్తూరు -- నాయుడుపేట రోడ్డులో తనపల్లి క్రాస్ వద్ద అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

# సీఎం, డిప్యూటీ సీఎంకు దేవుడే బుద్ధి చెబుతాడు

**ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి**



**మంత్రాలయం, జనవరి31(నినాదం):** తిరుమల పవిత్ర ప్రసాదం 'లడ్డు' వ్యవహారంలో కూటమి ప్రభుత్వం నీచమైన రాజకీయాలకు పాల్పడుతోందని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి స్వగ్రామమైన రాంపురంలోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి మొక్కులు చెల్లించుకున్న అనంతరం విలేకరులతో మాట్లాడారు. పవిత్రమైన తిరుపతి లడ్డు విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పచ్చి అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని బాలనాగిరెడ్డి మండిపడ్డారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే కోట్లాదిమంది భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. లేని తప్పును ఉన్నట్లుగా చూపిస్తూ భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసిన ఈ ఇద్దరు నాయకులకు ఆ భగవంతుడే తగిన బుద్ధి చెబుతారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు రాంపురంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నేతలు తెలిపారు. తిరుమల పవిత్రతను కాపాడాలని, రాజకీయాల కోసం దేవుడిని వాడుకుంటున్న వారిపై స్వామివారి ఆగ్రహం తప్పదని వారు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బసాపురం భీమిరెడ్డి, పెద్దకడబూరు పురుషోత్తం రెడ్డి, వగరూరు విశ్వనాథ రెడ్డితోపాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం ఒకరోజు ముందే పెన్షన్


**హోం శాఖ మంత్రి అనిత**



**అమరావతి, జనవరి31(నినాదం):** కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత వంగలపూడి అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను పంపిణీ చేసిందన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలోని ఎస్.రాయవరం మండలం సోముదేవుపల్లిలో మంత్రి శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఇంటింటికి వెళ్లారు. లబ్ధిదారులను స్వయంగా కలిసి వారికి పెన్షన్ ను అందజేశారు. మంత్రి స్వయంగా వచ్చిన పెన్షన్ ఇవ్వడంతో గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉన్నత హోదాలో ఉండి కూడా సాధారణ వ్యక్తిలాగా ఆమె చేస్తున్న సేవను అభినందించారు. ఒకరోజు ముందుగానే పింఛన్ అందడంతో వారి కళ్లలో సంతోషానికి అవధుల్లేకుండా పోయింది. అదే విధంగా సోము దేవుపల్లి వద్ద ఉన్న వరాహా నదికి రక్షణ గోడ నిర్మించాలని చాలా కాలంగా గ్రామస్తులు కోరుతున్నారు. వారి వినతిని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి హోం మంత్రి అనిత తీసుకెళ్లారు. ఈ క్రమంలో రూ.10 కోట్ల నిధులు నది తీరంలో రక్షణ గోడ నిర్మాణానికి మంజూరయ్యాయి. దీంతో గ్రామస్తులు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి అనిత మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. వారి న్యాయ మైన డిమాండ్లను ఎల్లప్పుడూ పరిష్కరించడానికి ముందుంటుందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెలియజేశారు.

# రెండు గేదెలను చంపిన పులి..

**భయాందోళనలో పోలవరం ఏజెన్సీ ప్రజలు**



**ఏలూరు, జనవరి31(నినాదం):** ఏలూరు జిల్లా పోలవరం ఏజెన్సీ ప్రాంతంలో పులి సంచరిస్తోంది. ఇటకలకోటలో ఈ రోజు రెండు గేదెలపై దాడి చేసి చంపేసింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. రాత్రి సమయంలో జనావాసాల్లోకి వచ్చి దాడి చేసిందని తెలిపారు. ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయమేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పులిపాదముద్రలు సేకరించారు. పులి ఏ వైపు వెళ్లిందనేది పరిశీలిస్తున్నారు. పులి కోసం గాలిస్తున్నారు. పులిని బంధించే వరకూ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పొలాలకు వెళ్లే రైతులు చేతిలో రక్షణగా కర్రలు తప్పనిసరిగా తీసుకెళ్లాలని తెలిపారు. కాగా కొంతకాలంగా చుట్టు ప్రాంతాల్లోనే పులి సంచరిస్తోంది. కనిపించిన పశువులపై దాడి చేస్తోంది. అది ఈ పులినేనా.. మరో పులి సంచరిస్తుందా అనే కోణంలో అటవీ శాఖ అధికారులు స్థానిక ప్రాంతాన్ని జల్లెడపడుతున్నారు.

# వైసీపీ నేతలు అబద్ధాల ప్రచారానికి దిగుతున్నారు

**దేవినేని ఉమ**




**అమరావతి, జనవరి31(నినాదం):** అధికారం కోసం అర్రులు చాస్తున్న వైసీపీ నేతలు తమ మీడియా సంస్థల ద్వారా రోజూ అబద్ధాల ప్రచారానికి దిగుతున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమ ఆరోపించారు. గొల్లపూడిలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడికి పెన్షన్ ఇవ్వాల్సిన బాధ్యతను వైసీపీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేలు పూర్తిగా మర్చిపోయారన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత కూడా పశ్చాత్తాపం లేకుండా అబద్ధాలు, అసత్యాలు వండివారుస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. 11 సీట్లకే పరిమితమైన వైసీపీ నేతలు రాజకీయ పరాభవాన్ని జీర్ణించుకోలేక తిరుమల లడ్డు తయారీలో కల్తీ చేసి కొవ్వు లేదని అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజారాజధాని అమరావతిని గుర్తించకుండా ముఖ్యమంత్రి ఎక్కడుంటే అక్కడే రాజధాని అన్న అహంకారపూరిత వ్యాఖ్యలు చేయడం వైసీపీ రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనంగా పేర్కొన్నారు. రాజధాని విషయంలో ప్రజల మనోభావాలను వైసీపీ పూర్తిగా త్రోసిపుచ్చిందన్నారు. అందుకే ప్రజలు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారన్నారు. ప్రతినెలా 1వ తేదీన పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఫిబ్రవరి ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగా(జనవరి 31) పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. కొత్తగా మంజూరైన వితంతువుల పెన్షన్లు 7,944తో కలిపి మొత్తం 62.94 లక్షల మంది పెన్షన్‌దారులకు రూ.2,724 కోట్లు సచివాలయ సిబ్బంది ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దే అందజేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం నిజమైన ప్రజాసంక్షేమానికి నిదర్శనమని తెలియజేశారు. వైసీపీ పాలనలో పేదల హక్కులు కాలరాయబడ్డాయని, ఇప్పుడు వాస్తవాలు ప్రజలకు చెప్పి చైతన్యం చేయాల్సిన బాధ్యత ప్రతి టీడీపీ కార్యకర్తపై ఉందని సూచించారు.

# ట్రాన్స్‌ఫార్మర్ల దొంగలు అరెస్టు

**చిత్తూరు, జనవరి31(నినాదం):** జిల్లాలోని పలు మండలాల్లో వరుసగా ట్రాన్స్ ఫార్మర్లను పగులగొట్టి కాపర్ వైరును దొంగిలిస్తున్న ముగ్గురు ముఠా సభ్యులను కాణిపాకం పోలీసులు శనివారం అరెస్టు చేశారు. నిందితుల నుంచి సుమారు రూ.85,400 విలువైన 61 కేజీల కాపర్ వైర్, దొంగతనానికి ఉపయోగించిన పరికరాలు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల మేరకు.. గత కొంతకాలంగా కాణిపాకం, ఐరాల, పెనుమూరు, గంగాధర నెల్లూరు, ఎస్.ఆర్.పురం, పూతలపట్టు, ఎన్‌ఆర్ పేట, చిత్తూరు తాలూకా పోలీస్ స్టేషన్ల పరిధిలో రాత్రి సమయాల్లో వరుసగా ట్రాన్స్ ఫార్మర్లు దొంగతనానికి గురవుతున్నాయి. నిందితులు ఇప్పటివరకు 97 ట్రాన్స్ ఫార్మర్లను ధ్వంసం చేసి, సుమారు 1,000 కేజీల కాపర్ వైరును అపహరించినట్లు విచారణలో తేలింది. వీరిపై వివిధ పోలీస్ స్టేషన్లలో 29కి పైగా కేసులు నమోదై ఉన్నాయి. కాణిపాకం పరిధిలో జరిగిన చోరీపై ఎస్ఐ నరసింహులు నమోదు చేసిన కేసు ఆధారంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి రంగంలోకి దిగారు. చిత్తూరు ఎస్పీడీఓ టి.సాయినాథ్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయగా, జనవరి 30 సాయంత్రం 6:30 గంటల సమయంలో టానా కూడలి వద్ద చిత్తూరు నగరం కొంగారెడ్డిపల్లెకు చెందిన పులిచర్ల బాలకృష్ణ రెడ్డి (42), పులిచర్ల చంద్రబాబు (39), జీడీ నెల్లూరు మండలం వెంకటాపురంకు చెందిన పి. గణేష్ (35)ను అదుపులోకి తీసుకుని విచారించగా .. వీరే చోరీలకు పాల్పడినట్లు తేలింది. ఈ కేసును చాకచక్యంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## వెదురు పిలకలను తింటే
# అనేక ఆరోగ్య ప్రయోజనాలు



వెదురు పిలకలను (బాంబూ షూట్స్) తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని సైంటిస్టులు నిర్‌హించ సిన పరిశోధనల్లో తేలింది. ఈ మేరకు యూకేలోని ఆంగ్లియా రస్కిన్ యూనివర్సిటీ కి చెందిన పరిశోధకులు ఈ విషయాన్ని తాజాగా వెల్లడించారు. వారు పలు సమీక్షా అధ్యయనాలు, మానవులపై నిర్వహించిన పరీక్షలు, ప్రయోగ శాలల్లో మానవ కణాలపై చేసిన పరిశోధనల ఫలితాలను ఒకేచోట విశ్లేషించి ఓ అధ్యయనం చేపట్టారు. ఈ క్రమంలో ఆ అధ్యయనం ప్రకారం వెదురు పిలకలను తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలోకి రావడం, పేగుల ఆరోగ్యం మెరుగుపడటం, శరీరంలో వాపు (ఇన్‌ఫ్లమేషన్) తగ్గడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని తేల్చారు. వెదురు పిలకల్లో అనేక పోషకాలు ఉంటాయని అందువల్లే వాటిని తినడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని వారు చెబుతున్నారు.

**ఆసియా దేశాల్లో ఇప్పటికే..**

ఆసియాలోని అనేక దేశాల్లో ఇప్పటికే అనేక వర్గాలకు చెందిన వారు కొన్ని వందల ఏళ్ల నుంచి తమ వంటకాల్లో వెదురు పిలకలను ఉపయోగిస్తుండగా, ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ పోషకాహారాల్లో ఇవి ముఖ్య పాత్ర పోషించే అవకాశాలు ఉన్నాయని సైంటిస్టులు చెబుతున్నారు. కాగా సైంటిస్టులు చేపట్టిన సదరు అధ్యయనానికి చెందిన ఫలితాలను Advances in Bamboo Science అనే జర్నల్‌లో ప్రచురించారు. ఆ వివరాల ప్రకారం వెదురు పిలకల్లో అనేక పోషకాలు ఉంటాయని సైంటిస్టులు చెబుతున్నారు. భూమిపై అత్యంత వేగంగా పెరిగే మొక్కగా వెదురు పేరుగాంచగా, దీని పిలకల్లో ప్రోటీన్లు అధికంగా, కొవ్వు తక్కువగా ఉంటాయి. ఫైబర్ మితంగా ఉంటుంది. అలాగే అమైనో ఆమ్లాలు, పొటాషియం, సెలీనియం, విటమిన్ ఎ, బి6, ఇ, థయామిన్, నియాసిన్ వంటి అనేక పోషకాలు కూడా వెదురు పిలకల్లో ఉంటాయని తేల్చారు.

**అనేక విధాలుగా ఉపయోగం..**

ఈ సందర్భంగా ARU పబ్లిక్ హెల్త్ ప్రొఫెసర్ లీ స్మిత్ మాట్లాడుతూ ఆసియా దేశాల్లో వెదురు పిలకలు ఇప్పటికే సాధారణ ఆహారంగా ఉన్నాయని అన్నారు. సరైన విధంగా వండితే వీటి రుచి అద్భుతంగా ఉంటుందని, వీటిని వండుకుని తినడం వల్ల పర్యావరణానికి సైతం ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. డయాబెటిస్, గుండె సంబంధిత వ్యాధులు వంటి అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే శక్తి వీటికి ఉందని అన్నారు. మానవులపై జరిగిన పరిమిత అధ్యయనాల్లో వెదురు పిలకలు రక్తంలో చక్కెర నియంత్రణ, కొవ్వు స్థాయిల తగ్గుదలలో సహాయపడినట్లు తెలిపారు. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల మలబద్ధకం తగ్గి జీర్ణక్రియ మెరుగుపడిందని గుర్తించినట్లు వివరించారు. అలాగే శరీరంలో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ప్రభావాలు పెరిగినట్లు కూడా తేలిందని అన్నారు. అయితే చాలా తక్కువ సంఖ్యలో అధ్యయనాలు జరిగాయని, కానీ పూర్తి స్థాయిలో ఇంకా నాణ్యమైన పరిశోధనలు జరిగితే అప్పుడు వెదురు పిలకలకు సంబంధించిన మరిన్ని ఆసక్తికరమైన విషయాలు తెలిసే అవకాశాలు ఉంటాయని అన్నారు.

## ద్రాక్ష కొత్తిమీర పచ్చడి




**కావలసిన పదార్థాలు**

కొత్తిమీర: రెండు కట్టలు
ఎండుద్రాక్షలు: అరకప్పు
పచ్చిమీర్చి: రెండు లేదా మూడు
ఉప్పు: తగినంత
పుట్నాల పప్పు: ఒక టేబుల్ స్పూన్
నిమ్మకాయ:ఒకటి

**తయారు చేసే విధానం...** ముందుగా అరకప్పు ఎండుద్రాక్షలు తీసుకొని వాటిని అరగంటసేపు నీటిలో నానబెట్టుకోవాలి. మరోవైపు రెండు కొత్తిమీర కట్టలను తీసుకొని వాటిని శుభ్రంగా కడిగి కాడలతో సహా వాటిని కట్ చేసుకోవాలి. ఆ తరువాత నానబెట్టిన ఎండుద్రాక్షలు, తరిగిన కొత్తిమీర, పచ్చిమిర్చి, నిమ్మరసం, తగినంత ఉప్పు వేసి బాగా కలుపుకోవాలి. ఆ తరువాత చిక్కదనం కోసం ఒక టేబుల్ స్పూన్ పుట్నాల పప్పును వేసుకొని కలపాలి. ఈ మిశ్రమాన్ని మిక్సిలో వేసి మెత్తగా చేసుకుంటే నోరూరుంచే ద్రాక్ష కొత్తిమీర పచ్చడి సిద్ధమైనట్టే!

# హెచ్‌డీఎల్, ఎల్‌డీఎల్ అంటే ఏమిటి..?

**మన గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో మంచి కొలెస్ట్రాల్ లేదా హెచ్‌డిఎల్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది రక్తంలోని అదనపు కొలెస్ట్రాల్ ను శుభ్రం చేసి గుండె జబ్బుల ముప్పును తగ్గిస్తుంది. హెచ్‌డిఎల్ ఒక స్కావెంజర్ లాగా పని చేస్తుంది. రక్తంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ ను కాలేయానికి పంపిస్తుంది. కాలేయం ఈ చెడు కొలెస్ట్రాల్ ను బయటకు పంపుతుంది. దీంతో రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడవు. ఇక మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు 40 mg/dl కంటే తక్కువగా ఉంటే ప్రమాదంగా భావిస్తారు. 40 నుండి 59 mg/dl స్థాయిలను సాధారణంగా పరిగణిస్తారు. 60 mg/dl లేదా అంతకంటే ఎక్కువ స్థాయిలను ఉత్తమంగా పరిగణిస్తారు. ప్రస్తుత కాలంలో మనలో చాలా మంది గుండె జబ్బుల బారిన పడుతున్నారు. శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉండడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు గుండె జబ్బులు వచ్చే అవకాశం కూడా తక్కువగా ఉంటుంది. కనుక మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను ఎలా మెరుగుపరుచుకోవాలో తెలిసి ఉండడం ముఖ్యం.**



**ప్రోటీన్లు, ఫైబర్..**

ముఖ్యంగా మన జీవనశైలిలో మార్పులు మంచి కొలెస్ట్రాల్ ను పెంచడంలో ఎంతో సహాయపడతాయి. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుకోవాలి అనుకునే వారు ధూమపానానికి దూరంగా ఉండాలి. ధూమపానం కారణంగా చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరాయిడ్స్ పెరుగుతాయి. దీని వల్ల ధమనులల్లో అడ్డంకులు ఏర్పడే అవకాశం ఉంది. ధూమపానం మానేయడం వల్ల గుండె ప్రమాదాలు చాలా వరకు తగ్గుతాయి. ఆహారంలో పండ్లు, కూరగాయలు, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే వాటిని తీసుకోవాలి. వీటిలో ఉండే ఫైబర్ లు, యాంటీ ఆక్సిడెంట్లు మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతాయి, చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. ప్రాసెస్ చేసిన ఆహారాలను తీసుకోవడం తగ్గించాలి. అలాగే ప్రతిరోజూ అరగంట పాటు వ్యాయామం చేయాలి. నడక, యోగా వంటివి చేయడం వల్ల మంచి కొలెస్ట్రాల్ తో పాటు గుండె ఆరోగ్యం కూడా పెరుగుతుంది. వారానికి 150 నిమిషాల పాటు ఏరోబిక్ వ్యాయామాలు చేయడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు.

**గింజలు, విత్తనాలు..**

అదే విధంగా ఓట్స్, బాదం, వాల్‌నట్స్, గింజలు, అవిసె గింజలు, చియా గింజలు వంటి వాటిని ఆహారంలో భాగంగా తీసుకోవాలి. ఇక కార్బోహైడ్రేట్స్ ను తీసుకోవడం నియంత్రించాలి. పాల ఉత్పత్తులను కూడా మితంగా తీసుకోవాలి. ఆహారంలో ఆలివ్ నూనె, వేరుశనగ లేదా పొద్దు తిరుగుడు నూనెలను తీసుకోవాలి. తృణ ధాన్యాలు, పప్పు దినుసులను ఎక్కువగా తీసుకునే ప్రయత్నం చేయాలి. ఇలా సమతుల్య ఆహారాన్ని తీసుకుంటూ, వ్యాయామం చేస్తూ, ధూమపానాన్ని మానేయడం వల్ల మన శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. గుండె ఆరోగ్యంతో పాటు మొత్తం శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.


అలాగే మన శరీరంలో హెచ్‌డిఎల్ పెరగడం ఎంత ముఖ్యమో, ఎల్‌డిఎల్ తగ్గడం కూడా అంతే ముఖ్యం. అలాగే రక్తపరీక్షలు చేయించుకున్నప్పుడు హెచ్‌డిఎల్ స్థాయిలు తక్కువగా ఉన్నట్లయితే వెంటనే వైద్యుడిని సంప్రదించి జీవన శైలిలో మార్పులు చేసుకోవడం చాలా అవసరమని వైద్యులు చెబుతున్నారు.

## మనం రోజూ పాటించే ఈ అలవాట్లు గుండె
# ఆరోగ్యాన్ని ఎలా దెబ్బ తీస్తాయో తెలుసా..?

***మనం హాని కలిగించవు అనుకునే అనేక అంశాలు గుండె ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని వైద్యులు చెబుతున్నారు. మనకు హాని చేయవు అని అనిపించే అలవాట్లు మన ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావాలను చూపుతాయి. ఆహారం తీసుకునే విషయంలో మనం చేసే పొరపాట్లు, నిద్రించే సమయంలో చేసే పొరపాట్లు, మన దినచర్యలో మనం చేసే పొరపాట్లు మన గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. కానీ ఈ అలవాట్లను మనం చాలా తేలికగా తీసుకుంటాం. ఈ అలవాట్ల కారణంగా మన గుండె ఆరోగ్యం దెబ్బతింటుందన్న సంగతి కూడా మనలో చాలా మందికి తెలియదు. మన రోజువారి అలవాట్లు అసలు మన గుండె ఆరోగ్యాన్ని ఎలా దెబ్బతీస్తాయో.. ఇప్పుడు తెలుసుకుందాం.***

**నిద్ర..**

మన శరీరం, మనసు పనిచేయడానికి నిద్ర చాలా అవసరం. రోజూ తగినంత నిద్రించకపోవడం వల్ల రక్తపోటు, శరీర బరువు పెరగడం, మానసిక ప్రశాంతత లేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. రక్తపోటు పెరగడం వల్ల గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి గుండె సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కనుక రోజూ తగినంత విశ్రాంతి తీసుకోవడం చాలా అవసరం. రోజుకు 6 నుండి 8 గంటల పాటు నాణ్యమైన నిద్రపోవడం వల్ల గుండె ఆరోగ్యంతో పాటు శరీర ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది. ఇక మారిన జీవనశైలి కారణంగా చాలా మంది రోజంతా కూర్చొని ఉద్యోగాలు చేస్తున్నారు. కుర్చీలో అయినా, డ్రైవింగ్ సీట్ లో అయినా, సోఫాలో అయినా ఎక్కువ సమయం కూర్చోవడం వల్ల హృదయ ఆరోగ్యం దెబ్బతింటుంది. పగటిపూట ఎక్కువ సమయం కూర్చొనే వారిలో హృదయ సంబంధ వ్యాధులు ఎక్కువగా వస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇక గుండె ఆరోగ్యం దెబ్బతినడానికి ఒత్తిడి కూడా ఒక ముఖ్యకారణం.



**ఒత్తిడి..**

దీర్ఘకాలిక ఒత్తిడి గుండె ఆరోగ్యంతో పాటు శరీర ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తుంది. ఒత్తిడి కారణంగా ఛాతిలో నొప్పి, మానసిక సమస్యలు, గుండె జబ్బులు, పేగుల ఆరోగ్యం దెబ్బతినడం వంటి అనేక సమస్యలు తలెత్తుతాయని వైద్యులు చెబుతున్నారు. కనుక ఒత్తిడిని తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. యోగా, శ్వాస వ్యాయామాలు, ధ్యానం వంటివి చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. అలాగే మన ఆహార అలవాట్లు కూడా గుండెపై ఒత్తిడి కలిగేలా చేస్తాయి. కెఫిన్ ఎక్కువగా ఉండే ఆహారాలు, చక్కెర ఉండే ఆహారాలను తీసుకోవడంతో పాటు అల్పాహారాన్ని తీసుకోకపోవడం, వేగంగా భోజనం చేయడం వంటి అల వాట్లు కూడా గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని వైద్యులు చెబుతున్నారు.

**ఇతరుల ఆరోగ్యమేనా..?**

అంతేకాకుండా మనం ఎల్లప్పుడూ అందరి కోసం కాకుండా మన శరీర ఆరోగ్యం కోసం కూడా ఆలోచించాలి. కొందరు తమ ఆరోగ్యం కంటే ఇతరుల గురించి ఎక్కువగా ఆలోచిస్తూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసి అనారోగ్యానికి గురి అవుతారు. కనుక ఇతరులు, కుటుంబ సభ్యుల గురించి ఆలోచించడంతో పాటు మన శరీర ఆరోగ్యాన్ని కాపాడుకునే ప్రయత్నం చేయాలి. ఈ విధంగా మనం హాని కలగవు అని భావించే చిన్న చిన్న విషయాలే మన హృదయ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని కనుక ఈ అలవాట్లను మానుకునే ప్రయత్నం చేయాలని వైద్యులు సలహా ఇస్తున్నారు.

# మార్కెట్



## బ్యాంక్ డిపాజిట్లకు, ఈక్విటీకి ఒకటే ట్రీట్మెంట్..

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. బ్యాంకు డిపాజిట్లు, ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్ల నుంచి వచ్చే రిటర్నులపై పన్ను విషయంలో సమానత్వం ఉండాలని కోరారు. మంబయిలో జరిగిన ఓ బ్యాంక్ ఈవెంట్‌లో పాల్గొన్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. బడ్జెట్‌కు ముందు ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. పొదుపు సాధనాల విషయంలో ప్రపంచంలో ఎక్కడా అసమానతలు లేవని, భారత్‌లోనూ ఇదే విధానం ఉండాలన్నారు. ప్రస్తుతం బ్యాంకు డిపాజిట్లపై వచ్చే వడ్డీ ఆదాయంపై పన్ను శ్లాబు ప్రకారం 30 శాతం వరకు పన్ను పడుతోంది. అదే లిస్టెడ్ ఈక్విటీలపై లాంగ్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ కింద (రూ.1.25 లక్షలు దాటాక) 12.5 శాతం, షార్ట్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్‌పై 15-20 శాతం మాత్రమే పన్ను పడుతోంది. ఈ కారణంగానే మదుపుదారులు ఎక్కువ రిటర్నుల కోసం ఈక్విటీ మార్కెట్లవైపు మొగ్గు చూపుతున్నారు. దీనివల్ల బ్యాంకుల్లో డిపాజిట్లు తగ్గుముఖం పడుతున్నాయని, రుణాల జారీకి నిధుల కొరత ఏర్పడుతోందని బ్యాంకర్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈక్విటీ, బ్యాంకు డిపాజిట్లను ఒకే విధంగా పరిగణించాలని శ్రీనివాసులు శెట్టి కోరారు. ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్లకు గతంలో ఇచ్చిన పన్ను ప్రోత్సాహకాలు అప్పటి పరిస్థితులకు సరైనవే.. కావొచ్చని, ఇప్పుడు ఈక్విటీ మార్కెట్లపై ఆసక్తి పెరిగిన నేపథ్యంలో ప్రత్యేకంగా చూడాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు.

## భారత్‌కు ఏటా 8-10 బి. డాలర్ల
# ప్రపంచ బ్యాంకు రుణాలు

వచ్చే అయిదేళ్ల పాటు ఏటా 8-10 బి. డాలర్ల (దాదాపు రూ.72,800-91,000 కోట్ల) మేర రుణాలు ఇవ్వడానికి ప్రపంచబ్యాంకు అంగీకరించింది. ఆ మేరకు కొత్త కంట్రీ పార్ట్‌నర్‌షిప్ ఫ్రేమ్‌వర్క్ (సీపీఎఫ్)ను ప్రపంచ బ్యాంక్ గ్రూప్, భారత్ ప్రకటించాయి. ఒక అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మారాలన్న మనదేశ లక్ష్యానికి అనుగుణంగా, తదుపరి వృద్ధి దశను వేగవంతం చేసేందుకు ఈ రుణాలు సహాయపడతాయి. 'వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా సీపీఎఫ్ ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. ప్రైవేటు పెట్టుబడులకు ప్రభుత్వ నిధులను జత చేసి గ్రామీణ, పట్టణ భారత్‌లో మరిన్ని




ఉద్యోగాలను సృష్టించడంపై సీపీఎఫ్ దృష్టి సారిస్తుందని ఆమె అన్నారు. ప్రపంచ బ్యాంక్ ప్రెసిడెంట్ అజయ్ బంగా నేతృత్వంలోని బృందంతో చర్చలు జరిపిన అనంతరం, ఆర్థిక మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.

# అమెరికా ఫెడ్ రిజర్వ్ కొత్త గవర్నర్ వార్ష్!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్ష పదవిని చేపట్టినప్పటి నుంచీ, కీలక రేట్లు తగ్గించమని, తమ కేంద్రబ్యాంక్ అయిన ఫెడరల్ రిజర్వ్‌కు చెబుతూనే వస్తున్నారు. ఫెడ్ ప్రస్తుత ఛైర్మన్ జెరోమ్ పావెల్ అంతగా పట్టించుకోలేదు. ఈ ఏడాది మేలో ఈయన పదవీ కాలం ముగియనుండగా, కొత్త గవర్నర్‌గా కెవిన్ వార్ష్‌ను నామినేట్ చేయనున్నట్లు ట్రంప్ శుక్రవారం ప్రకటించారు. 2017లో పావెల్‌ను ఎంచుకుందీ ట్రంపే.

**ఎవరీ వార్ష్:**


ఫెడ్ బోర్డు సభ్యుడిగా 2006-11 మధ్య పనిచేసిన వార్ష్, ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి అధిక వడ్డీ రేట్లకే మద్దతు ఇచ్చేవారు. తక్కువ వడ్డీ రేట్ల విధానాన్ని వ్యతిరేకించారు. 2008-09 మహా మాంద్యం సమయంలో ఫెడ్ విధానాలను ఆయన ఒప్పుకోలేదు. అప్పట్లో ఫెడ్ గవర్నర్‌గా ఎంపికైన అతి తక్కువ వయసున్న(35) వ్యక్తిగా వార్ష్ నిలిచారు. ఇటీవలి కాలంలో తక్కువ వడ్డీ రేట్లకు మద్దతు పలకడం, ట్రంప్ రెండో సారి అధ్యక్ష పదవిని చేపట్టాక, ఆయన విధానాలకు వార్ష్ మద్దతివ్వడమే తాజా ఎంపికకు కారణాలుగా చెబుతున్నారు. సెనేట్ కూడా సమర్థిస్తేనే ఫెడ్ ఛైర్‌గా వార్ష్ బాధ్యతలు స్వీకరిస్తారు.

**గుప్పిట పెట్టుకోవడానికేనా:**

ట్రంప్ ప్రకారం.. అమెరికాలో కీలక రేట్లు 1% వద్ద ఉండాలి. ప్రస్తుత 3.5% ఆయన అంచనాకు చాలా దూరంగా ఉంది. అందుకే స్వతంత్ర సంస్థ అయిన ఫెడ్‌పై నియంత్రణ కోసమే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారని అంచనా. అమెరికా ద్రవ్యోల్బణాన్ని తక్కువ స్థాయుల్లో ఉంచేందుకు, ఉద్యోగ నియామకాలకు మద్దతు పలకడంతో పాటు, బ్యాంకింగ్ నియంత్రణాధికార సంస్థగానూ ఫెడ్ వ్యవహరిస్తుంది. ఫెడ్ నిర్ణయాల వల్ల తనఖా, వాహన, క్రెడిట్ కార్డు వంటి అన్ని రుణాలపై ప్రభావం పడుతుంది. అమెరికా ఆర్థిక వ్యవస్థపై ఇంత ప్రభావాన్ని చూపే ఫెడ్, ట్రంప్ చెప్పినట్లు వింటే, తలెత్తే పరిణామాలు ఎలా ఉంటాయో చూడాల్సి ఉంది.



# 20% తగ్గిన వెండి ఈటీఎఫ్‌లు




అంతర్జాతీయ మార్కెట్లో రికార్డు స్థాయిల వద్ద ట్రేడవుతున్న బంగారం, వెండి ధరలు శుక్రవారం ఒక్కసారిగా కుప్పకూలాయి. ఈ పరిణామంతో వెండి ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లు కూడా 20 శాతానికి మించి పతనం అయ్యాయి. దేశీయ మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో పసిడి ఏప్రిల్ కాంట్రాక్టు ధర రూ.33,113 (18%) తగ్గి 10 గ్రాములకు రూ.1,50,849కు పడిపోయింది. గురువారం ఈ కాంట్రాక్టు రూ.1,93,096 వద్ద జీవితకాల గరిష్ఠాన్ని తాకింది. వెండి మార్చి కాంట్రాక్టు రూ.1,07,971 (27%) తగ్గి కిలోకు రూ.2,91,922కి పడిపోయింది. గురువారం ఇది రూ.4,20,048 వద్ద జీవన కాల గరిష్ఠాన్ని నమోదు చేసింది. వెండి మే, జులై కాంట్రాక్టులు కూడా వరుసగా 27%, 24% క్షీణించాయి. ఈ ప్రభావం గోల్డ్, సిల్వర్ ఈటీఎఫ్‌లపై పడింది. దీంతో మదుపరులు భారీగా నష్టపోయారు. ఎస్‌బీఐ సిల్వర్ ఈటీఎఫ్ 20.50%, యాక్సిస్ సిల్వర్ ఈటీఎఫ్ 20.16%, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ సిల్వర్ ఈటీఎఫ్ 20.14% క్షీణతను నమోదు చేశాయి. కోటక్, డీఎస్‌పీ, ఎడిల్‌వీజ్, యూటీఐ, మోతీలాల్ సిల్వర్ ఈటీఎఫ్‌లూ 19% వరకు పతనం అయ్యాయి. బంగారం విషయంలోనూ గత ఏడాది కాలంగా 104% భారీ రాబడిని అందించిన నిప్పాన్ ఇండియా ఈటీఎఫ్ గోల్డ్ బీఎస్ శుక్రవారం 10.52% పతనం అయ్యింది. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్, యాక్సిస్, కోటక్, మిరే అసెట్‌ల గోల్డ్ ఈటీఎఫ్‌లూ 9-12% పతనం అయ్యాయి.

**ఎందుకీ పతనం..**

అమెరికా ఫెడరల్ రిజర్వ్ కొత్త ఛైర్మన్‌గా కఠిన నిర్ణయాలు తీసుకునే కెవిన్ వార్ష్‌ను నియమితులు కానుండటం మార్కెట్‌ను కలవరపెడుతున్నాయి. మే నెలలో జెరోమ్ పావెల్ పదవీకాలం ముగియనుండటంతో, ఆ స్థానంలో కెవిన్ వస్తారు. ఈ పరిణామంతో డాలర్ పుంజుకుని, బంగారం ధరలపై ఒత్తిడి పెరగడానికి కారణం అయ్యింది.

**మదుపరులు ఏం చేయాలి?**

ఈ భారీ పతనాన్ని కొనుగోలు అవకాశంగా భావించాలా? లేక మార్కెట్ స్థిరపడే వరకూ వేచి చూడాలా అనే విషయంలో 'జాగ్రత్తగా ఉండాలని' నిపుణులు సూచిస్తున్నారు. సోలార్ ప్యానెల్స్, విద్యుత్ వాహనాలు (ఈవీ), కృత్రిమ మేధ మౌలిక వసతుల రంగాల నుంచి వెండికి గిరాకీ బలంగా ఉన్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో మార్కెట్ తీవ్ర హెచ్చుతగ్గులకు లోనయ్యే అవకాశం కనిపిస్తోందని పేర్కొంటున్నారు. 2025లో భారీ లాభాల తర్వాత, ఇప్పుడు ఒకేసారి మొత్తం పెట్టుబడిని వెండికే కేటాయించడం ప్రమాదకరమని అంటున్నారు. ఈ లోహాల ధరలు బాగా తగ్గినా కూడా, జాగ్రత్తగా గమనించాలని.. వారాలు/నెలల్లో విడతలవారీగా కొనుగోలు చేయడం ఉత్తమమని చెబుతున్నారు. సురక్షిత పెట్టుబడి కోసం పోర్ట్‌ఫోలియోలో 10-15% వరకు ఈ లోహాలకు కేటాయించొచ్చని మార్కెట్ నిపుణులు అంటున్నారు. ఆకాశాన్నంటిన ధరల కారణంగా భారత్‌లో పసిడికి గిరాకీ

# కలెక్టరేట్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

## ఎన్నికల అధికారి రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లాలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు – 2026 నిర్వహణ నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్‌లో 24x7 హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఈ హెల్ప్‌డెస్క్ ద్వారా ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, సందేహాలు, సూచనలు స్వీకరించబడతాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నుండి జిల్లా యంత్రాంగానికి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలోపు పరిష్కరించి, వాటి నివేదికలను ఎన్నికల సంఘానికి పంపనున్నట్లు తెలిపారు. ఈ హెల్ప్‌డెస్క్‌కు సంబంధించిన సెల్ నంబర్: 903063 2608 కాగా, ఇది 24 గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. హెల్ప్‌డెస్క్ నిర్వహణకు ఎస్.కే. అమ్జద్ అహ్మద్ అబ్బాస్, నాయబ్ తహసీల్దార్ (ఎన్నికలు) & హెచ్ సూపరింటెండెంట్, ఎస్. సువర్ణ – ఐటీ సెల్ (ఎన్నికలు), పి. నవీన్ – సీనియర్ అసిస్టెంట్ లను నియమించినట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# వేగవంతంగా రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ

## మ్యాపింగ్ శాతం పెంచేలా ఫీల్డ్ విజిట్ చేయాలి - జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహణపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 60 శాతం జరిగినట్లు తెలిపారు. జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, శాతం పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్‌లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి ఇంటి నుండి ఖచ్చితమైన వివరాలు సేకరిస్తామని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ శాతాన్ని పెంచేందుకు బూత్ లెవల్ ఆఫీసర్లు తప్పనిసరిగా ఫీల్డ్ విజిట్ చేసేలా ఆదేశాలు ఇస్తామని తెలిపారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల వివరాలను నిర్ధారించి, శాతం పెంచే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ బూత్ లెవల్ ఏజెంట్లు ను వెంటనే నియమించుకునేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. మ్యాపింగ్ సమయంలో తప్పు ఎంట్రీలు, తప్పు లింకింగ్‌లు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఓటర్ల సౌలభ్యం కొరకు "బుక్ ఎ కాల్" సదుపాయంపై విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఓటరు పేరు సరైన పోలింగ్ స్టేషన్‌కు మ్యాప్ కావడం ప్రజాస్వామ్యానికి కీలకమని, అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, నవీన్ పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

## ఏఎస్పీ నరేష్ కుమార్, ఆర్డీవో సందాని



**మహాదేవపూర్ జనవరి 31, (నినాదం):** విద్యార్థి దశ నుండి రోడ్డు భద్రతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ నరేష్ కుమార్, ఆర్డీవో సందానిలు అన్నారు, జాతీయ రహదారి మాసోత్సవం ముగింపు వేడుకలు మహదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరం అని తెలిపారు. రోడ్డు దాటే అప్పుడు జాగ్రత్తలు పాటించడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ ను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వారు సూచించారు. విద్యార్థులు రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాలను కుటుంబ సభ్యులు స్నేహితులతో కూడా పంచుకొని సమాజంలో అవగాహన పెంచే బాధ్యత తీసుకొని రహదారి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పి సూర్యనారాయణ, ఎం వి ఐ లు సుందర్ లాల్, శ్రీనివాస్, ఐరాడ్ డీపీఎం లక్ష్మణ్, పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి తోపాటు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియను పరిశీలించిన అబ్జర్వర్



**నర్సంపేట జనవరి31 (నినాదం ) :** మునిసిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం నర్సంపేట మునిసిపాలిటీ కార్యాలయంలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు కిల్లు శివకుమార్ నాయుడు పరిశీలించారు.<ఈ సందర్భంగా నామినేషన్ల పరిశీలన ప్రక్రియలు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా,నిష్పక్షపాతంగా జరుగుతున్నాయా అనే అంశాలను అబ్జర్వర్ పరిశీలించారు. నామినేషన్ల స్క్రూటినీ సమయంలో పాటించాల్సిన విధివిధానాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. స్క్రూటినీ అన్ని నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ వ్యవహరించాలని, అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని అబ్జర్వర్ సూచించారు. అలాగే, ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ భాస్కర్, జిల్లా నోడల్ అధికారి నరసింహమూర్తి ఎన్నికల అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పాలి

## కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల - మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు



**మిర్యాలగూడ జనవరి 31 (నినాదం) :** మాట తప్పిన కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థులను ఓడించాలని మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్, మాజీ నల్లమోతు ఎమ్మెల్యే భాస్కర్ రావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక రెడ్డి కాలనీ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి, యువనేత నల్లమోతు సిద్ధార్థ, మాజీ మార్కెట్ చైర్మన్ చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి (రాంబో) నాగార్జున చారి నాయకులతో కలిసి ఎన్నికల గ్యారెంటీ కార్డు ప్రకారం ఇవ్వవలసిన 'కాంగ్రెస్ బాకీ కార్డు' విడుదల చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మిర్యాలగూడ అభివృద్ధి చెందింది అన్నారు. 25 నెలల కాంగ్రెస్ పాలనలో మిర్యాలగూడ ఎలాంటి అభివృద్ధిజరగలేదన్నారు. మహిళలకు నెలకు రూ 2,500 హామీ, 25 నెలలకు రు 62,500 బాకీ ఉన్నారన్నారు. వృద్ధులకు బీడీ కార్మికులకు పెన్షన్ నెలకు 4,000 హామీ, 25 నెలలకు 50 వేల రూపాయలు బాకీ, దివ్యాంగులకు పెన్షన్ నెలకు 6,000 హామీ 25 నెలలకు 50 వేల బాకీ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం బాకీ, విద్యార్థులకు స్కూటీ బాకీ, ఫీజు రియంబర్స్ మెంట్ కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలు 8 వేల కోట్లు బాకీ, రైతు భరోసా 4 ఎకరాల రైతుకు రూ 1,12,000 బాకీ, రుణమాఫీ రెండు లక్షలు బాకీ, వరి పంటకు రూ 500 బోనస్, ప్రతి ఎకరాకు రూ. 12,500 హామీ, 4 పంటలకు ప్రతి ఎకరాకు రూ 50,000 బాకీ, రైతు కూలీలకు ఉపాధి హామీ సంవత్సరానికి ₹12,000 హామీ 2 సంవత్సరాలకు 24,000 బాకీ, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు బాకీ, నిరుద్యోగ భృతి 25 నెలలకు రూ 1 లక్ష బాకీ విద్యా భరోసా కార్డు విద్యార్థులకు రూ 5 లక్షలు బాకీ ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ 12,000 హామీ, రెండు సంవత్సరాలకు 24,000 బాకీ ఉన్నారని భాస్కర్ రావు పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలలో ఓటు కోసం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీసి బాకీ కార్డుపై అడగాలని కోరారు. ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని తెలంగాణ సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు ఇచ్చినందుకు నిరసనగా బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఫిబ్రవరి 1న గ్రామాలు, మండల కేంద్రాలలో నియోజకవర్గం కేంద్రాలలో నిరసన కార్యక్రమం చేపట్టాలని భాస్కర్ రావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హాథిరాం, బాలాజీ నాయక్, సైదులు యాదవ్, మల్లేష్ గౌడ్, మజీద్, మక్బూం, శ్రీనివాస్ యాదవ్, ఇలియాస్ ఖాన్, సాధినేని శ్రీనివాసరావు లక్ష్మీనారాయణ, వింజం శ్రీధర్, పశ్య శ్రీనివాస్ రెడ్డి, మన్యం శ్రీనివాస్ రెడ్డి, గయాస్, షోయబ్, మస్తాన్, అలీమ్, కోటేశ్వరరావు, ధైద సత్యం, బాబాయ్ సెట్, తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు సుజాతకు కళ్యాణ లక్ష్మి చెక్కు



**వనపర్తి ప్రతినిధి, జనవరి 31 (నినాదం):** గోపాల్ పేట మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో శనివారం పొలికేపహాడ్ గ్రామానికి చెందిన బొగ్గు సుజాత కు కళ్యాణ లక్ష్మి రూ.1,00,116 చెక్కును ఇంచార్జి తహసిల్దార్ తిలక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల ఇంచార్జ్ సత్యశీలారెడ్డి, పొలికేపహాడ్ గ్రామ సర్పంచ్ నక్క బంగారయ్య లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంపన్న, వార్డు సభ్యులు వడ్డెమాన్ శివ, వడ్డెమాన్ స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డెమాన్ వెంకటస్వామి, పానపాడు మహేష్, కేతేపల్లి మల్లేష్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# తండా అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తాను...

## సర్పంచ్ బానోత్ కర్ణ నాయక్



**డోర్నకల్/మరిపెడ జనవరి 31(నినాదం):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం లక్ష్మతండ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ కర్ణ నాయక్ అధ్వారంలో అభివృద్ధి పథంలో నడుస్తుంది. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 11 లక్షల రూపాయలతో సీసీ రోడ్ నిర్మాణ పనులను చేపట్టారు. తండా అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ,తండను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ముందుకు దూసుకెళుతున్నారు. గతంలో ఎన్నడు జరగని విధంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ తండా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారు. పదవీకాలం ఉన్నంత వరకు నిరంతరం గ్రామ అభివృద్ధి కోసమే పాటుపడతానన్నారు. గ్రామపంచాయతీ బిల్డింగ్ కోసం కూడా పనులను మొదలుపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాగ్యవతిపాప,వార్డ్ మెంబెర్ లు శ్రీను, రంగి పంతులు, హుస్సేన్, వీరన్న,గ్రామ పెద్దలు వీరన్న, జగేష్, కాలు, మాల్సూర్,నవీన్, రంజిత్,పాప లాల్, రమేష్,రెడ్డి,వేంకన్నా, వీరన్న,పాప నాయక్, నాగేష్,జగన్నా,రాంజీ, పెద్ద మాల్సూర్,జంప్ల, మంగ్య,హరి,బావ్ సింగ్, తండా నాయకులు,ప్రజలు ఇంకా తదితరులు పాల్గొన్నారు...

# చిన్నారుల చావుపై రాజకీయం న్యాయమేనా?

- చనిపోయి రెండు నెలలు కావస్తున్న తల్లితండ్రులకు జరగని న్యాయం!
- నిజ నిర్ధారణ కమిటీ వేసి చిన్నారులకు న్యాయం చేయాలి
- లైవ్ రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్ గుగులోత్ డిమాండ్
- త్వరలో మరిపెడ కేంద్రంలో శాంతియుత ధర్నా



**డోర్నకల్ /మరిపెడ జనవరి 31(నినాదం):** అభం,శుభం తెలియని చిన్నారుల మరణం పై కూడా కొందరు రాజకీయం చేస్తున్నారని లంబాడీల ఐక్యవేదిక లైవ్ రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త గుగులోత్ రమేష్ నాయక్ జాదవ్ అన్నారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఇటుకల గడ్డ తండా అంగన్వాడి సెంటర్ కేంద్రంలో జరిగిన విదాంతం అందరికీ తెలిసిందేనని కానీ ఇప్పటికే ఆ కుటుంబాలకు న్యాయం జరిగే లేదని అన్నారు.లైవ్ రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త ఆధ్వర్యంలో మృతి చెందిన కుటుంబ సభ్యులను సందర్శించి మృతుల కుటుంబాలను పరామర్శించిన నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు, లంబాడీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పిలుపునిచ్చిన విధముగా వివిధ కుల సంఘాలు,బహుజన సంఘాలు,ప్రజా సంఘాలు ముఖ్యంగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిజానిర్ధాణ కమిటీ పర్యటన చేసి నిజాలను బయటకు తీసింది.అందులో భాగంగానే ఈ డిమాండ్ లను ప్రభుత్వం ముందుకు ఉంచుతుందని లైవ్ రమేష్ నాయక్ అన్నారు. అంగన్వాడి కేంద్రంలో విషాదం తిని చనిపోయిన భూక్యా చైత్ర,భూక్యా నిత్యశ్రీ చిన్నారులకు న్యాయం జరగాలి.మృతికి బాధ్యులైన ఐ సి డి ఎస్ అధికారులు మరియు ఆహార సరాఫరా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని. మృతి చెంది 60 రోజులు గడుస్తున్న కూడా సదరు కుటుంబాలకు న్యాయం జరగలేదన్నారు. గిరిజన ఎమ్మెల్యే అయిన డాక్టర్ రామచంద్రనాయక్, ఎంపీ బలరాం నాయక్, మంత్రి సీతక్క న్యాయం చేయలేకపోతున్నందుకు బాధ్యతగా వారి పదవులకు రాజీనామా చేయాలన్నారు.న్యాయం జరగని ఎడల రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని తెలిపారు. అందులో భాగంగానే త్వరలో మరిపెడలో శాంతియుత ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

**తండా ప్రజల ఆవేదన...**

చిన్నారుల మృతిపై విచారణ పేరుతో అధికారులు వచ్చి వెళ్ళిపోతున్నారే తప్ప, చిన్నారులకు ఎలాంటి న్యాయం చేయలేదన్నారు.ఇప్పటికే అనేక అధికారులు వచ్చి తమకు న్యాయం చేస్తామని చెప్పి రకరకాల ప్రశ్నలు అడిగి వెళ్ళిపోతున్నారే తప్ప ఇప్పటి వారికి చేసింది ఏమీ లేదన్నారు. ఇప్పటికైనా చిన్నారులకు న్యాయం చేస్తారనే ధీమా మాకు లేదని అన్నారు.రాజకీయ ఎన్నికలు ఉన్నప్పుడు వచ్చి మేమున్నామంటూ చెప్పే రాజకీయ నాయకులు చిన్నారులు చనిపోయి రెండు నెలలు కావస్తున్న ఎమ్మెల్యే కానీ,ఎంపీ గాని కనీసం దరిదాపులో కూడా రాలేదన్నారు.చిన్నారుల కుటుంబాలకు న్యాయం జరిగేది ఎప్పుడో అని వేయికళ్లతో తండా ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు.



# మాజీ హోం మంత్రి జానారెడ్డిని కలిసిన జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జనవరి 31 (నినాదం)** మాజీ హోం శాఖ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డిని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లో కుందూరు జానారెడ్డిని చిన్నారెడ్డి కలిసి పూల బోకేను అందజేశారు. జానారెడ్డి ఇటీవలే కాళ్లకు శస్త్ర చికిత్స చేసుకున్న విషయం తెలుసుకున్న చిన్నారెడ్డి జానారెడ్డి ని కలిశారు. ఈ సందర్భంగా జానారెడ్డిని ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రస్తుత రాజకీయ అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించుకున్నారు.

# ప్రాణం తీసిన వివాహేతర సంబంధం

## మహిళ మృతి, బాలుడికి 80%గాయాలు



**నల్లగొండ ప్రతినిధి జనవరి 31( నినాదం ):** వివాహేతర సంబంధానికి అడ్డుస్తుందని భావించి ఒక మహిళ మరో మహిళపై పెట్రోల్ పోసి నిప్పంటించినా సంఘటన శనివారం నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ప్రత్యక్ష సాక్షుల వివరాల ప్రకారం నల్గొండ జిల్లా కేతపల్లి మండలం నాంపల్లి గ్రామానికి చెందిన కుందేలు నాగేష్ భార్య మమత(25) పూర్తిగా ఖాళీ అక్కడికక్కడేమరణించగా ఆరు నెలల బాలుడు 80 శాతం ఖాళీ ప్రాణంతో కొట్టుమిట్టాడుతున్నారు. మమత భర్త నాగేష్ కు అదే గ్రామానికి చెందిన మరో మహిళతో పెళ్లి కాక ముందు నుంచి వివాహేతర సంబం ధం ఉంది. గత కొంతకాలంగా వారి మధ్య గ్రామంలో ఘర్షణ జరుగుతూనే ఉంది శనివారం నగేష్ భార్య చంపడానికి సుజాత పక్కా ప్రణాళికతో కారం, కత్తితో పా టు పెట్రోల్ తీసుకువెళ్లి మమతపై పోసి నిప్పంటించింది. మమత ఒడిలో ఉన్న ఆరు నెలల బాలుడు కూడ 80 శాతం కాలిపోయినట్లు తెలుస్తుంది. మమత పెద్ద ఎత్తున అరుపులు చేస్తూ వీధిలోకి వెళ్ళింది .అప్పటికి పూర్తిగా కాలి బూడిదయింది. ఆరు నెలల బాలుడిని స్థానికులు నాంపల్లి లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చి చికి త్స అందిస్తున్నారు. మమత పై పెట్రోల్ పోసిన సుజాత దగ్గర్లో ఉన్న నాంపల్లి పోలీస్ స్టేషన్కు వెళ్లి లొంగిపోయినట్లు సమాచారం. నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ దూది రాజు ఎస్సై లింగారెడ్డి ఘటనా స్థలానికి వెళ్లి పూర్తి వివరాలు దర్యాప్తు చేస్తున్నారు .

# పదవీ విరమణ ఒక ముగింపు కాదు.. కొత్త జీవనానికి ఆరంభం

## జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జనవరి 31(నినాదం):** పదవీ విరమణ ఒక ముగింపు కాదని, కొత్త జీవనానికి ఆరంభమని జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ డి.సునీతా రెడ్డి వనపర్తి జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో దీర్ఘకాలంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజా శాంతి భద్రతల పరిరక్షణకు విశిష్ట సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న పోలీసు అధికారులు జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ ఎస్సైలు బాలయ్య, దేవేంద్రయ్య, పెబ్బేరు ఏఎస్సై శ్రీనివాసులు, వనపర్తి రూరల్ ఏఎస్సై దౌలత్ ఖాన్, ఆత్మకూరు హెడ్ కానిస్టేబుల్ మన్నెపు రెడ్డి దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు, వారి నిబద్ధతతో కూడిన సేవలకు జిల్లా పోలీసుశాఖ తరపున హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ త్యాగం, క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ పోలీసుశాఖ ప్రతిష్టను పెంచిన ప్రతి అధికారి సమాజానికి ఆదర్శమని, పదవీ విరమణ సమయంలో ప్రతి ఉద్యోగికి సంతోషం, బాధ రెండూ సహజమని అన్నారు.ప్రతి ఒక్కరూ నచ్చిన రంగంలో ఏదో ఒక వ్యాపకాన్ని అలవాటు చేసుకొని చురుకైన జీవన విధానాన్ని కొనసాగించాలని సూచించారు. పదవీ విరమణ అనంతరం ఖాళీగా ఉండటం వల్ల నిరుత్సాహం కలగవచ్చని, అందుకు బదులుగా కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని అన్నారు. పోలీసు ఉద్యోగం అనేక త్యాగాలతో కూడుకున్నదని, కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజల రక్షణ, న్యాయ పరిరక్షణ కోసం సేవలందించడం గర్వకారణమని తెలిపారు. కష్టపడి, నిబద్ధతతో పనిచేసినప్పుడే తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన అధికారులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన జీపీఫ్, ఇన్స్యూరెన్స్ తదితర బెనిఫిట్స్ బిల్లులను అందజేసి మిగిలిన ప్రయోజనాలు కూడా త్వరితగతిన అందేలా చూడాలని సంబంధిత సెక్షన్ అధికారులను ఆదేశించారు.ఈ పదవీ విరమణ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ వీరా రెడ్డి, డిసిఆర్బి డిఎస్పీ బాలాజీ, జిల్లా పోలీసు కార్యాలయం ఏ ఓ సునందన, కొత్తకోట సీఐ రాంబాబు, వనపర్తి సీఐ రత్నం, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, రిజర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అప్పల నాయుడు, పదవీవిరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు

# ఎన్నికల విధులలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం


*- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్రశేఖర్*

*- జిల్లా కాలెక్టర్ బి. చంద్రిశేఖర్*



**నల్లగొండ ప్రతినిధి జనవరి 32(నినాదం):** ఎన్నికల విధులలో ప్రిసైడింగ్ అధికారుల పాత్రకీలకమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్రశేఖర్ అన్నారు. శని వారం నల్గొండ జిల్లా కలెక్టర్ కా ర్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదీత్య భవన్ లో ము న్సిపల్ ఎన్నికల ప్రీసైడింగ్, స హాయ ప్రిసైడింగ్ అధికారులకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన ఎన్నికల శి క్షణ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్ని కలు పార్టీ ఆధారంగా జరుగుతాయ ని, అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పాటించిన విధంగానే అన్ని నియమ, నిబంధనలు ఈ ఎన్ని కలలో సైతం వర్తిస్తాయ న్నారు.ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూ షన్ కేంద్రంలో ఇచ్చే మెటీరియల్ ను పిఓలు జాగ్రత్తగా తనిఖీ చేసు కోవాలని ,బ్యా లెట్ బాక్స్ ల సీలిం గ్ ప్రక్రియను నియమ నిబంధనల ప్రకా రం అనుసరించి చేయాలని చెప్పారు. ప్రిసైడింగ్ అధికారుల డైరీని జాగ్రత్తగా రాయాలని ,రెండు కా పీలు సిద్ధం చేసుకో వాలని, బ్యా లెట్ పేపర్ ఎకౌంటు చెక్ చేసుకోవడంతో పాటు ఓటర్లు బ్యాలెట్ పే పర్ తీసుకున్న తర్వాత తప్పని సరిగా బ్యాలెట్ బాక్స్ లో ఓటు వేస్తున్నది లేనిది గమనించేందుకు ఒక ఏపీఓను నియమించాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలోకి 5 గురు ఓటర్లను మించి అనుమతించవద్దని, అంధులైన ఓటర్ల కు సంబంధించి అనుమతించే సహాయకులు తప్పనిస రి గా 18 సంవత్సరాలు నిండిన వా రై ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్లో ఓటు వేసేందుకు ఇచ్చే మార్క్ తప్ప ఇతర ఏ వ స్తువులు ఉండకూడదని తెలిపా రు.ఎన్నికల ప్రక్రియను సిబ్బంది అందరూ సీరియస్ గా తీసుకోవాలని, ఎవరు తప్పులు చేయవద్దని, నిర్లక్ష్యంగా ఉండవద్దని, ఒకవేళ ఎవరైనా తప్పుచేస్తే ఎన్నికలనియమ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చ రించారు. మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధా ర ణ పరిశీలకులు, రాష్ట్ర ఎస్ సి ఈ ఆర్ టి సంచాలకులు జి. రమేష్ మాట్లాడుతూ పిఒ, ఏ పి ఓ లు ఎ న్నికల విధులను సక్రమంగా నిర్వ హిం చాలని, బ్యాలెట్ పేపర్ అకౌంట్ ,పిఓ డైరీ అన్ని ఖచ్చితం గా, జాగ్రత్తగా తప్పులు లేకుండా పూరించాలని ,అలాగే వారి కి కేటాయించి న పోలింగ్ కేంద్రానికి సంబంధించిన బ్యాలెట్ పేపరే వచ్చింది లేనిది ఒకటికి రెండుసార్లు చూసుకోవాలని ఎన్నికల సామాగ్రిని సైతం తనిఖీ చేసుకోవాలని, ఎన్నికల వి ధుల్లో తేడా వస్తే పిఓలు బాధ్యత వహించాల్సి ఉంటుం ద ని, ఇచ్చిన అన్ని ఫారమ్స్ పూర్తిగా నింపాలని తెలిపారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె . శ్రీని వాస్ పిఓలకు ,ఏపీఓ లకు సూచనలు చేశారు. స్థానిక సంస్థల ఇం చార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆ ర్డిఓ వై. అశోక్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ పిడి రాజకుమార్, డిఈఓ బి క్షపతి, మాస్టర్ ట్రైనర్లు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# బొజ్జగూడెంలో విద్యుత్ అధికారుల ప్రజా బాట కార్యక్రమం...



**కోదాడ,జనవరి 31(నినాదం):** బొజ్జగూడెం తండాలో విద్యుత్ అధికారులు ప్రజా బాట కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుగులో నీలాబాయి శ్రీనివాస్ నాయక్ పలు గ్రామ సమస్యలను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. నూతన విద్యుత్ లైన్ లో లాగడంతో పాటు జన నివాసాల మధ్య ఉన్న ట్రాన్స్ఫార్మర్ల మార్పిడి వంటి పలు విద్యుత్ సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లారు. పరిష్కరించారు. తప్పనిసరిగా సమస్యలు పరిష్కరిస్తామని ఏడి రాము తెలిపారు. వారి వెంట ఏ ఈ సీతారాం, లైన్ ఇన్స్పెక్టర్లు హెల్పర్లు ఉన్నారు.

# ఓటరు ప్రొజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలి

## కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ ప్రతినిధి, జనవరి 31. (నినాదం):** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, శనివారం సాయంత్రం, కలెక్టరేట్ లోని వీసీ హాలు నుంచి, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి, అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించారు. 2002 వివరాలతో, ప్రస్తుత వివరాలు సరి పోల్చి మ్యాపింగ్ ప్రక్రియను తర్వాతగతిన పూర్తి చేయాలని అన్నారు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓ లు) తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో వెళ్లి ప్రక్రియను చేపట్టాలని తెలిపారు. బిఎల్ఓ లు రోజువారీగా చేపట్టి ప్రోజెని మ్యాపింగ్ వివరాలను తమకు అందిస్తూ ఉండాలని పేర్కొన్నారు. బిఎల్ఓ లకు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహణలో ఎబిఎల్ఓలు సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా పోలింగ్ బూత్ లలో ఈ ప్రక్రియలో ఇబ్బందులు ఎదురైతే సంబంధిత బూత్ లకు చెందిన బిఎల్ఓ లు అందరూ సమన్వయం చేసుకుంటే ఇబ్బందులు తొలగుతాయని చెప్పారు. నిర్ణిత గడువులోగా ఈ ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, నిర్మల్, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, తహసిల్దార్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అండర్ ట్రయల్ ఖైదీల కేసులపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల సమీక్ష సమావేశం



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 31.(నినాదం):** శనివారం నిర్మల్ జిల్లా న్యాయమూర్తి ఛాంబర్ లో, జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు గౌరవ న్యాయమూర్తి శ్రీమతి శ్రీవాణి అధ్యక్షతన, జిల్లా పోలీసు అధికారి డా.జి.జానకి షర్మిల ఐపీఎస్, సమక్షంలో అండర్‌ట్రయల్ ఖైదీల (Under Trial Prisoners) కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జైల్లో ఉన్న అండర్‌ట్రయల్ ఖైదీలకు సంబంధించిన కేసుల స్థితిగతులను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న కేసుల్లో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్లు దాఖలు చేయాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. అనవసరంగా ఖైదీలు జైల్లో ఉండకుండా, న్యాయపరమైన ప్రక్రియ వేగవంతం చేయాలనే ఉద్దేశం తో ఈ సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. అలాగే, చట్టపరమైన అర్హత ఉన్న ఖైదీలకు బెయిల్, విడుదల వంటి అంశాలను కూడా పరిశీలించాలని, న్యాయసూత్రాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు. సమీక్షా సమావేశంలో జిల్లా గౌరవ న్యాయమూర్తి శ్రీ వాణి, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి,డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ రాధిక, ఆర్ డి ఓ రత్న కల్యాణి, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది ఉన్నారు.

# వారం రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు పనులు ప్రారంభించాలి

## కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 31.(నినాదం):** జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వారం రోజుల్లోపు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లబ్ధిదారులకు మంజూరైన గృహాల నిర్మాణంలో ఎలాంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. ఎంపికైన లబ్ధిదారులు వెంట నే పునాది పనులు మొదలుపెట్టేలా క్షేత్రస్థాయి అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. ఇండ్ల నిర్మాణ ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. పనులు పూర్తయిన దశల వారీగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు జమ అయ్యేలా చూడాలని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి పరితగతిన నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, హౌసింగ్ పిడి రాజేశ్వర్, ఆయా మండల ప్రత్యేక అధికారులు శంకర్, బాలిక్ అహ్మద్, శ్రీనివాస్, రాజ నర్సయ్య, మండల హౌసింగ్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లన్న జాతర ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 31.(నినాదం):** జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశాల మేరకు, శనివారం నిర్మల్ ఏఎస్పీ సాయికిరణ్ ఐపీఎస్, నిర్మల్ రూరల్ మండలంలోని ముజ్గి గ్రామాన్ని సందర్శించి, నేటి నుండి ప్రారంభమయ్యే మల్లన్న జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లన్న స్వామి ఆలయం వద్ద భద్రతా ఏర్పాట్లు, భక్తుల రాకపోకలు, గుంపు నియంత్రణ, ట్రాఫిక్ నియంత్రణ, అలాగే భక్తులకు అందించాల్సిన సౌకర్యాలను సమీక్షించారు. మల్లన్న జాతర సందర్భంగా కఠిన బందోబస్తు, సమర్థవంతమైన ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా, భక్తులు ప్రశాంతంగా జాతరను నిర్వహించుకునేలా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ పరిశీలనలో నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్ తో పాటు,రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, ఎస్ఐ లింబాద్రి, ఇంకా పోలీసు సిబ్బంది ఉన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి :ఎస్సై నవీన్ కుమార్



**కోదాడ,జనవరి 31(నినాదం):** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్సై నవీన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం రహదారి భద్రత కార్యక్రమంలో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం మూలంగా ప్రాణాలు సురక్షితంగా ఉంటాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు.వాహనదారులకు రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్ సమయంలో ప్రమాదం జరిగిన తర్వాత గాయాలు అయిన వారికి స్వచ్ఛందంగా ప్రజలు సహాయపడితే 25000 రూపాయలు ప్రభుత్వం పారితోషికం అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువత పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు కేంద్రం పరిశీలన

**మిర్యాలగూడ జనవరి 31(నినాదం):** మిర్యాలగూడ మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా బాలట్ బాక్సు ల స్ట్రాంగ్ రూం, ఓట్ల లెక్కింపు కేంద్రమైన అవంతిపురం మార్కెట్ గోదాములను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు అవసరమున్న చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ హాలులో బయట బారికడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని భద్రత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారి వెంట మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్, మేనేజర్, రెవెన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, మిర్యాలగూడ రూరల, ఒన్, టూ టౌన్ పోలిస్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, నాగభూషణరావు, సోమనర్సయ్య, తదితర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# జిల్లాలో షీ టీం భరోసా విస్తృత అవగాహన కార్యక్రమాలు

- నిర్మల్ ఉత్సవాల్లో ప్రశాంత వాతావరణం –షీ టీమ్ అప్రమత్తమైన విధులు
- పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు గుడ్ టచ్–బ్యాడ్ టచ్, పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన
- మహిళలు, బాలికల రక్షణే ప్రధాన లక్ష్యం –జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్





**నిర్మల ప్రతినిధి, జనవరి 31.(నినాదం):** జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశానుసారం, షీటీమ్, భరోసా సిబ్బంది జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు మరియు ప్రజల మధ్య రోజంతా విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఇటీవల నిర్వహించిన నిర్మల్ ఉత్సవాల సందర్భంగా ఎక్కడా కూడా ఈవ్ టీజింగ్, ఆకతాయిల వేధింపులు లేదా ఇతర అవాంఛనీయ సంఘటనలు జరగకుండా షీ టీమ్–భరోసా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించి శాంతిభద్రతలను సమర్థవంతంగా కాపాడారు. అదేవిధంగా, పట్టణంలోని వాసవి స్కూల్ పరిసరాల్లో రెండు–మూడు రోజులుగా కొంతమంది మైనర్లు స్కూల్ ముగిసే సమయంలో అక్కడే చక్కర్లు కొడుతున్నారన్న సమాచారాన్ని స్కూల్ హెడ్‌మాస్టర్ తెలియజేయగా, భరోసా సిబ్బంది వెంటనే అక్కడికి వెళ్లి పహారా నిర్వహించి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారు మైనర్లు కావడంతో ఈరోజు భరోసా సెంటర్‌కు పిలిపించి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. అలాగే భరోసా–షీ టీమ్ ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్ వద్యాల్ , కనకాపూర్ పాఠశాలల్లో విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలకి భరోసా సెంటర్ అందించే సేవల వివరాలు, పోక్సో చట్టం, నేరాలకు విధించే శిక్షలు,కొన్ని కేస్ స్టడీస్ ద్వారా అవగాహన సోషల్ మీడియా లాభాలు, నష్టాలు, విద్య యొక్క ప్రాముఖ్యత,గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ ఇలా అవగాహన కల్పిస్తున్నారు.అంతేకాకుండా డయల్ 100, 1098, 1930 హెల్ప్‌లైన్ నంబర్ల ప్రాముఖ్యతను గురించి కూడా క్లుప్తంగా వివరించడం జరిగింది. మహిళలు, బాలికలు, విద్యార్థుల భద్రతే లక్ష్యంగా జిల్లాలో షీ టీమ్ మరియు భరోసా సిబ్బంది నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, చట్టపరమైన రక్షణ కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని జిల్లా ఎస్పీ తెలిపారు.




# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పటిష్ట చర్యలు

## జిల్లా ఎస్పీ నితిక పంత్, ఐపీఎస్




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 31 (నినాదం)** బాలకార్మికుల నివారణ కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ – XII దశలో జిల్లా వ్యాప్తంగా 51 మంది బాలకార్మికులను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చినట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యక్రమం కోసం రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, జనవరి 1 నుండి జనవరి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్ – XII కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించినట్లు తెలిపారు. 51 మంది బాల కార్మికులను గుర్తించినట్లు తెలిపారు. వారిలో 46 మంది బాలురు, ఐదుగురు బాలికలు ఉన్నారని వివరించారు. ఆసిఫాబాద్ సబ్ డివిజన్‌లో మొత్తం 23 మందిలో 22 మంది బాలురు ,ఒక బాలిక ఉన్నారని తెలిపారు. కాగజ్‌నగర్ సబ్ డివిజన్‌లో మొత్తం 28 మంది బాల కార్మికులలో 24 మంది బాలురు, నలుగురు బాలికలు ఉన్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గుర్తించిన మొత్తం 51 మంది బాలకార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను ప్రమాదకరమైన ప్రదేశాల్లో పనిలో పెట్టుకున్న యజమానులపై కేసులు నమోదు చేసి, బాలకార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించామని తెలిపారు.14 సంవత్సరాల లోపు గల బాలలను ఎలాంటి పనుల్లోనూ పెట్టరాదని, అలాగే 15 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలలను ప్రమాదకరమైన పనుల్లో పెట్టడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. బాలకార్మికులుగా ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మన అందరిదని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. ఎక్కడైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్నట్లు తెలిసిన వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఆపరేషన్ స్మైల్ – XII కార్యక్రమంలో పోలీస్ శాఖ, విద్యాశాఖ, కార్మిక శాఖ, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ విభాగం సమన్వయంతో పని చేసి, 51 మంది బాల కార్మికులను విముక్తులుగా చేసినందుకు జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ అభినందించారు.

# మిర్యాలగూడ మున్సిపాలిటీ లో రెండు నామినేషన్ల తిరస్కరణ

## జిల్లా ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

**మిర్యాలగూడ జనవరి 31 (నినాదం) :** మున్సిపల్ 2 వ సాధారణ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ పరిశీలన శనివారం జరిగింది. మిర్యాలగూడ మున్సిపాలిటీ 48 వార్డులకు 327 మంది 507 నామినేషన్లను దాఖలు చేసిన విషయం విధితమే. నామినేషన్ల పరిశీలనలో 34 వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిని సంధ్య నామినేషన్ తిరస్కరణకు గురైంది. 27వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని శ్రీజ నామినేషన్ తిరస్కరణకు గురైనట్లు సహాయ జిల్లా ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. 324 మంది అభ్యర్థుల 505 నామినేషన్లు ఆమోదం పొందినట్లు ఆయన తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆప్–5, బిజెపి–55, బీఎస్పీ– 5, సిపిఎం– 11, కాంగ్రెస్–213, ఏఐఎంఐఎం –1,
బి ఆర్ ఎస్– 138, టిడిపి– 2, వైయస్సార్సీపి –0, ఇతర గుర్తింపు పొందిన పార్టీల 19, ఇండిపెండెంట్ 55 మంది నామినేషన్ల ఆమోదమైనట్లు సహాయ జిల్లా ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. ఆయన వెంట రాష్ట్ర మాస్టర్ ట్రైనర్ బాలునాయక్, జిల్లా మాస్టర్ ట్రైనర్ గుడిపాటి కోటి యాదవ్ ఉన్నారు.

# నాల్గవ వార్డులో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం



**వనపర్తి ప్రతినిధి, జనవరి 31 (నినాదం) :** వనపర్తి పట్టణంలోని 4వ వార్డులో శనివారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మార్నింగ్ వాక్ లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పట్టణంలోని నాలుగో వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి శరవంద కు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. వార్డులోని వీధుల గుండా పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి కౌన్సిలర్ గా శరవందను గెలిపించాలని కోరుతూ ఆయన ప్రచారం నిర్వహించారు.నాలుగో వార్డులో శివాలయం అభివృద్ధి కోసం రూ.50 లక్షలు మంజూరు చేశామని, అదేవిధంగా బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.8 లక్షలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు, అదేవిధంగా వార్డులో తాగునీరు అందించేందుకు రూ.85 లక్షలతో 5 లక్షల సామర్థ్యం గల తాగునీటి ట్యాంకును నిర్మించినట్లు ఆయన చెప్పారు.రూ.40 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామని, మరో రూ.60 లక్షలతో త్వరలోనే సిసి రోడ్లు డ్రైన్లు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టణం పూర్తిస్థాయిలో నిర్వీర్యం అయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో వనపర్తి పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్తు, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రైతులకు బోనస్, రైతు భరోసా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు మరెన్నో సంక్షేమ పథకాలు చేపట్టినట్లు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్, పార్టీ నాయకులు పరశురాములు, చంద్రశేఖర్ రెడ్డి, లక్కాకుల సతీష్, ఎస్ ఎల్ ఎన్ రమేష్, బ్రహ్మం చారి, పాకనాటి కృష్ణయ్య, ఎల్ఐసి కృష్ణ యాదవ్, బొంబాయి మన్నెంకొండ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాడు కెసిఆర్ హయాంలో సంక్షేమం.. నేడు రేవంత్ హయాంలో సంక్షోభం

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ - మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి




**వనపర్తి ప్రతినిధి, జనవరి 31 (నినాదం):** నాడు కెసిఆర్ హయాంలో సంక్షేమం.. నేడు రేవంత్ రెడ్డి హయాంలో సంక్షోభం నెలకొందని, కాంగ్రెస్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్నదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ గురుకులాల్లో కాంగ్రెస్ సర్కారు భావి భారత పౌరుల ఉసురు తీస్తుందని, విషాహారం పెట్టి విద్యార్థులను ఆసుపత్రుల పాలు చేస్తున్నారని చెప్పారు. కొత్తకోట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థినులు పప్పు దుర్వాసన వస్తుందని ఫిర్యాదు చేసినా బాధ్యులు పెడచెవిన పెట్టడం దుర్మార్గమని, ప్రభుత్వ ఉదాసీనవైఖరే అధికారుల నిర్లక్ష్యానికి కారణమని చెప్పారు. కేసీఆర్ హయాంలో వెయ్యికిపైగా గురుకులాలు ఏర్పాటు చేసి విద్యార్థుల భవితవ్యానికి బాటలు వేస్తే ..రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అవి నరకానికి నకళ్లుగా మారాయని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం కుట్రపూరితంగా ప్రభుత్వ విద్యను దెబ్బతీస్తుందని, అట్టహాసంగా ఒక్కరోజు గురుకుల పాఠశాలలో కొత్త మెనూను ఆర్భాటంగా ప్రారంభించి పర్యవేక్షణను గాలికి వదిలేశారని దుయ్యబట్టారు. విద్యాశాఖను తన వద్దే పెట్టుకున్న రేవంత్ రెడ్డి ఒక్క రోజూ కూడా సమీక్షించిన పాపాన పోలేదని,గురుకుల పాఠశాలలో విద్యార్థుల అస్వస్థతకు గురయిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కొత్తకోట సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురికావడంపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తప్పు పట్టారు

# ఉపకార వేతనాల దరఖాస్తుల హర్డ్ కాపీలను వెంటనే సమర్పించాలి

## జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 31(నినాదం):** బీసి,ఈ.బీ.సీ విద్యార్థుల ఉపకార వేతనాల దరఖాస్తుల హార్డ్ కాపీలను వెంటనే సమర్పించాలని పెద్దపల్లి జిల్లా అభివృద్ధి అధికారి రంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ,ఈ.బి.సి విద్యార్థులకు సంబంధించి ఉపకార వేతనం ఎం.టి.ఎఫ్ నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు.కావున 2023-24,2024-25,2025-26 విద్యా సంవత్సరం సంబంధించి జిల్లాలో ఉన్న ప్రభుత్వ,ప్రైవేటు కళాశాల విద్యార్థుల యొక్క స్కాలర్షిప్ దరఖాస్తులు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయం నందు హార్డ్ కాపీలను వెంటనే సమర్పించాలని రంగారెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

# మార్చ్ 31,2026 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ఆర్థిక సహాయం

## కొరకు దరఖాస్తు చేసుకోవాలి

## : జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ మండల రవీందర్

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 31(నినాదం):** మార్చ్ 31, 2026 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదువుల కై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి మండల రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు (ఏదైనా 4 సం,రాల డిగ్రీ చదివిన,చివరి సంవత్సరం చదువుతున్న) వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్,జర్మనీ జపాన్, సింగపూర్, సౌత్ కొరియా, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థి పీజీ చదివేందుకు గ్రాడ్యుయేషన్ లో 60% కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలని,కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని,టోఫెల్ జి.ఆర్.ఈ.జి మ్యాట్ లలో అర్హత కలిగి ఉండడంతో పాటు పాస్ పోర్ట్ కలిగి ఉండి విదేశీ విద్యాలయంలో ప్రవేశం పొంది ఉండాలని తెలిపారు. ఆసక్తి గల పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులు https://telanganaepasscbbgov.in ద్వారా మార్చ్ 31,2026 లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఉప సంచాలకులు ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి మండల రవీందర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# శాంతియుత ఎన్నికల నిర్వహణే లక్ష్యం

*పెద్దపల్లి డిసిపి రాం రెడ్డి : స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలన*



**సుల్తానాబాద్, జనవరి 31(నినాదం):** శాంతియుత ఎన్నికల నిర్వహణే పోలీస్ శాఖ ప్ర ధాన లక్ష్యమని పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన సుల్తానాబాద్ మండ ల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి స్ట్రాంగ్ రూమ్,2 ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలను ఏసిపి గజ్జి కృష్ణ, సీఐ సుబ్బారెడ్డి, ఎన్ని కల రిటర్నింగ్ అధికారి ఆరెపల్లి రాజ య్య,మాస్టర్ ఎలక్షన్ ట్రైనర్ నల్ల రాజేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రకుమార్, ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రభాకర్, మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క జాతరలో : నీటి దాతకు చిరు సన్మానం




**ధర్మారం జనవరి 31 (నినాదం) :** మండలంలోని ఎర్ర గుంటపల్లి గ్రామంలో సమ్మక్క సారక్క జాతర కు వచ్చిన భక్తులకు ఉచితంగా త్రాగునీటి సదుపాయం కల్పించిన దాత గుండేటి లక్ష్మీ లచ్చయ్య కు గ్రామ సర్పంచ్ ప్రియాంక తిరుపతి ఉప సర్పంచ్ కోల తిరుపతి ఆధ్వర్యంలో నేడు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రియాంక మాట్లాడుతూ భక్తులకు దాత నీటి సదుపాయం కల్పించినందుకు ప్రతి ఒక్క భక్తుడు సంతోషం వ్యక్తం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల సుభాష్ ఆవుల భూమయ్య పోరెడ్డి రామిరెడ్డి దూడ నరసయ్య దండ వేణి బక్కయ్య ఎలువక బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోడ్ కూసినా తొలగింపులో ఉదాసీనం




**మంచిర్యాల, జనవరి 31(నినాదం):** మున్సిపల్ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి 4 రోజులు గడిచిన సంబంధిత అధికారుల మధ్య సమన్వయ లోపం కొరవడుతోంది. పార్టీలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగించడంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ ఆర్ పి 3, 3ఏ గని వద్ద ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ తొలగించకపోవడంతో శనివారం నినాదం క్లిక్ మనిపించింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఫ్లెక్సీలు తొలగించాలని పలువురు కోరుతున్నారు.

# దుబాయ్ బాధితుడికి అండగా నిలిచిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి


GOVERNMENT OF TELANGANA
GENERAL ADMINISTRATION (NRI) DEPARTMENT

WIRELESS MESSAGE CRASH UNCLASS

TO
THE CONSULATE GENERAL OF INDIA, DUBAI, UAE.
THE SECRETARY, MINISTRY OF EXTERNAL & OVERSEAS INDIAN AFFAIRS, GOVERNMENT OF INDIA, NEW DELHI,
FROM
THE CHIEF SECRETARY TO GOVERNMENT, TELANGANA, HYDERABAD.

FAX/WIRELESS MESSAGE NO. GAD-NRID/2/11/2026-1, DATED:31-01-2026.

MADAD GRIEVANCE ID NO. IS: UE2RPT899040926 [.] IT IS TO INFORM THAT SRI SANGEPU RAJU, S/O. SRI LINGANNA, R/O. 4-32, LAXMAN CHANDA VILLAGE AND MANDAL, NIRMAL (DISTRICT), TELANGANA STATE HAS WENT TO UNITED ARAB EMIRATES FOR LIVELIHOOD AND WORKING AS A CLEANER UNDER THE SPONSOR SHIP OF AL WAFA STAR CLEANING AND SECURITY SERVICE AND PRESENTLY HE IS IN ILL HEALTH CONDITION [.] HOLDER OF INDIAN PASSPORT NUMBER IS V8184997 [.] THE FAMILY MEMBERS ARE WORRIED ABOUT THEIR BREAD WINNER HEALTH CONDITION AND HAVE REQUESTED FOR THE ASSISTANCE OF THE GOVERNMENT FOR REPATRIATION OF SRI SANGEPU RAJU FROM DUBAI, UAE TO INDIA [.]

THE CONTACT NUMBER OF THE SRI SANGEPU RAJU IS 971507748376 AND OFFICE NUMBER IS 042959731 IN DUBAI, UAE [.] SMT SANGEPU LAXMI WIFE OF IMMIGRANT AND HER CONTACT NUMBER IN INDIA IS 91 9705691086 [.]

THE CONSULATE GENERAL OF INDIA, DUBAI, UAE IS REQUESTED TO TAKE NECESSARY STEPS TO CO-ORDINATE WITH THE LOCAL AND COMPANY AUTHORITIES FOR REPATRIATION OF SRI SANGEPU RAJU FROM DUBAI, UAE TO INDIA,AS EARLY AS POSSIBLE [.]

THE MINISTRY OF EXTERNAL & OVERSEAS INDIAN AFFAIRS, GOVERNMENT OF INDIA, IS REQUESTED TO PURSUE THE MATTER WITH THE CONSULATE GENERAL OF INDIA, DUBAI, UAE [.]

for CHIEF SECRETARY TO GOVERNMENT

Copy to:
The Head of MEA Branch, Hyderabad, (with a request to pursue the matter with the Consulate General of India, Dubai, UAE)
The Collector and District Magistrate, Nirmal District.
Sri Alleti Maheshwar Reddy, MLA, Floor Leader, BJP, H.No.176/A/D, MLA Colony, Road No.12, Banjara Hills, Hyderabad- 500034.
Smt. Sangepu Laxmi W/o Sangepu Raju, House No.4-32, Laxmanchanda Village & Mandal, Nirmal District, Telangana State-504 106.

**నిర్మల్ ప్రతినిధి, జనవరి 31.(నినాదం):** లక్ష్మణ్ చందా మండల కేంద్రానికి చెందిన సంగెపు రాజు s/o లింగన్న, 6 నెలల క్రితం ఉపాధి నిమిత్తం దుబాయ్ కి వెళ్లి ఇటీవల అనారోగ్య కారణంగా బాధ పడుతున్నారని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తనను స్వదేశానికి తిరిగి రప్పించాలంటూ వీడియో ద్వారా సోషల్ మీడియాలో వచ్చిన కథనం తెలుసుకున్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి వెంటనే స్పందించి, సదరు వ్యక్తిని భారతదేశానికి తిరిగి రప్పించే దిశగా చర్యలు చేపట్టారు. దుబాయ్ ఎంబసీ కి, NRI సెల్ అధికారులకు మాట్లాడి త్వరిత గతిన స్వదేశానికి రప్పించాలని కోరారు.

# పదవి కాదు... ప్రజా భవిష్యత్తే ధ్యేయం

## అభివృద్ధే లక్ష్యం -- అదే నా ప్రమాణం

**50వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి చల్లా రవీందర్ రెడ్డి**

**రామగుండం, జనవరి 31 (నినాదం):** ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ, మాటల రాజకీయాలకు స్వస్తి పలికి పనితోనే ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న నాయకుడిగా చల్లా రవీందర్ రెడ్డి పేరు 50వ డివిజన్‌లో మార్మోగుతోంది. అభివృద్ధే అజెండాగా, ప్రజలే కేంద్రంగా ముందుకు సాగుతున్న ఆయన నామినేషన్‌తో డివిజన్ రాజకీయాల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.





### పదవిలేకుండానే అనేక పనులు....

గతంలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల అభివృద్ధి, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ వంటి అనేక అంశాల్లో బీఆర్ఎస్ నేతగా చల్లా రవీందర్ రెడ్డి చేసిన సేవలు నేటి ప్రజా మద్దతుకు బలమైన ఆధారంగా నిలుస్తున్నాయి. సమస్య వినిపిస్తే వెంటనే స్పందించి, పరిష్కారం దాకా బాధ్యతగా నిలబడే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఏర్పడింది.

### ఇంటి సమస్య నుంచి డివిజన్ అభివృద్ధి వరకూ..

వ్యక్తిగత సమస్య అయినా, కాలనీ స్థాయి సమస్య అయినా అధికార కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా నేరుగా పరిష్కారం దిశగా చొరవ చూపే నాయకుడిగా చల్లా రవీందర్ రెడ్డి పేరు డివిజన్ అంతటా వినిపిస్తోంది. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ, ఎప్పుడూ ప్రజల మధ్యే ఉండే నాయకత్వ శైలే ఆయన బలంగా మారింది.

### మాకు చల్లా రవీందర్ రెడ్డే కావాలి - ప్రజల స్వరం

ప్రస్తుతం 50వ డివిజన్‌లో మాకు చల్లా రవీందర్ రెడ్డే కావాలి అన్న నినాదం గట్టిగా వినిపిస్తోంది. అభివృద్ధిని కోరుకునే ప్రజలు ఏకగ్రీవంగా తమ మద్దతు ప్రకటించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

### ప్రజలతోనే ప్రయాణం... ప్రజల కోసమే పాలన

ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకత్వం కాదు, ఎప్పుడూ ప్రజలతోనే ఉండే పాలననే తన నమ్మకంగా చల్లా రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. గెలుపే లక్ష్యం కాదని, డివిజన్ అభివృద్ధే నిజమైన విజయం అన్న ఆలోచనతో ప్రజల భవిష్యత్తు కోసం తన పోరాటాన్ని కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# అరటి గేలలతో.. లక్ష్మీ వెంకటేశ్వర స్వామి



**అల్వాల్, జనవరి 31 (నినాదం):** సహజ సిద్ధమైన అరటి గెలలతో ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరుడిని అలంకరణతో పాటు సాలగ్రామ నారాయణుడు కూడా విశేష షోడశ బాహువులతో నరసింహుని రూపం అద్భుతంగా అలంకరించిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక భక్తుడు బెంగళూరు లోని వారి వ్యవసాయ క్షేత్రంలో సహజ సిద్ధంగా పండించిన అరటి గెలలను స్వామివారి అలంకరణ నిమిత్తం తెచ్చారు అని అన్నారు. ఈ అరటి గెలల అలంకరణలోస్వామివారు అరటి తోటలో విహరిస్తూ అరటిగెలలతో ఆడుకుంటున్నట్టుగా భక్తులు తన్మయత్వంతో మురిసిపోయారు. ఈ మేరకు స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారని ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి తెలిపారు.

## కమనీయం.. వెంకటేశ్వరుని తిరుకళ్యాణం..



**జమ్మికుంట, జనవరి 31 (నినాదం):** గోవిందా.. గోవింద.. వెంకటేశ్వర స్వామికి గోవిందా అంటూ వందలాదిమంది భక్తుల నామస్మరణల మధ్య శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణ మహోత్సవం కమనీయం రమణీయంగా జరిగింది. జమ్మికుంట పట్టణంలోని వెంకటాద్రి నగర్ లో ప్రతిష్ఠింపజేసిన వెంకటేశ్వర స్వామి అష్టాదశ బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం తిరు కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ వేద పండితులు హరికృష్ణ ఆచార్యులు వేణుగోపాల శర్మ వేదమంత్రోచ్చారణ మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. వెంకటేశ్వర స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి గరుడ వాహనంపై ఊరేగింపు నిర్వహించారు. ఆదివారం స్వామివారికి లక్ష మల్లెతుల సార్చనతోపాటు రథోత్సవ కార్యక్రమాన్ని పట్టణ పురవీధుల గుండా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు మక్కా జితేందర్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్లూరి ప్రభాకర్ రావు, శ్రీనివాస్, శీలం శ్రీను, ఎదులాపురం వెంకటేశ్వర్లు, రావి కంటి రాజేంద్రప్రసాద్ ,సమ్మయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వనదేవతల సన్నిధిలో ప్రముఖులు..










## అమ్మవార్ల దర్శనాలు... మొక్కుల చెల్లింపులు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మేడారం, (నినాదం):** గత మూడు రోజులుగా మేడారం గద్దెలపై కొలువుదీరిన వనదేవతలను పలువురు ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సమ్మక్క సారలమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వారికి సంప్రదాయ పద్దతిలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిలువెత్తు బంగారం తల్లులకు సమర్పించారు. శనివారం మేడారంలోని శ్రీ సమక్క సాలరమ్మలను జిల్లా కలెక్టర్ టి ఎస్ దివాకర దంపతులు, తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోడెం వీరయ్య, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని కుటుంబ సమేతంగా అమ్మ వార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించారు. అలాగే హై కోర్ట్ జడ్జిలు సృజన, రాణి, ఐటిడిఏ పీఓ చిత్ర మిశ్రా, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు ప్రవీణ్, శంకర్, రాంబాబు నాయక్, లక్ష్మి నారాయణ, మహిళా శిశు అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్, హై కోర్ట్ జడ్జిలు విజయ్ సేనరెడ్డి,రాష్ట్ర హైకోర్టు జడ్జి మాధవి దేవి, ప్రదీప్, హన్మకొండ కలెక్టర్ ,మహబూబాద్ ఎస్పీ స్నేహ శబరిష్ లు అమ్మవార్లను దర్శించుకున్నారు. ప్రముఖులకు దేవాదాయ శాఖ అధికారులు ఘన స్వాగతం పలికి అమ్మవార్ల ప్రసాదం అందించారు.

NINADAM CINEMA

## శ్రీవారిని దర్శించుకున్న అనిల్ రావిపూడి

### తదుపరి చిత్రం వివరాలు త్వరలోనే వెల్లడిస్తా..



టాలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయన దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా వచ్చిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం భారీ విజయం పట్ల కృతజ్ఞతగా స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడానికి ఆయన తిరుమల వచ్చారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడిన అనిల్ రావిపూడి తన తదుపరి ప్రాజెక్ట్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన నెక్స్ట్ మూవీపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని, మరో 10 నుంచి 15 రోజుల్లో అధికారికంగా అప్‌డేట్ ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. ఫిల్మ్ నగర్ సమాచారం ప్రకారం, అనిల్ తన తదుపరి చిత్రాన్ని విక్టరీ వెంకటేష్‌తో చేసే అవకాశం ఉంది. ఇది ఒక భారీ మల్టీస్టారర్ అని, ఇందులో తమిళ స్టార్ కార్తీ లేదా మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్ నటించే ఛాన్స్ ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటివరకు ఎక్కువగా ఎంటర్టైన్మెంట్ చిత్రాలే అందించిన అనిల్, ఈసారి పూర్తిగా కొత్త జానర్‌లో ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ వేగంగా జరుగుతోంది.

## అమ్మానాన్నల విడాకులు పాఠం నేర్పాయి

### నటి శృతిహాసన్ భావోద్వేగం



కమల్ హాసన్ వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శృతి హాసన్, ప్రస్తుతం స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అయితే, వెండితెరపై ఆమె గ్లామర్ వెనుక ఎంతో కష్టం.. భావోద్వేగమైన గతం ఉందని ఆమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో బయటపెట్టారు. తన తల్లిదండ్రులు కమల్ హాసన్, సారిక విడిపోవడం తన జీవితాన్ని ఎలా మార్చేసిందో శృతి వివరించారు. తల్లిదండ్రుల విడాకుల తర్వాత తన జీవితం ఒక్కసారిగా తలకిందులైందని శృతి చెప్పారు. 'చెన్నైలో మెర్సిడెస్ బెంజ్ కార్లలో తిరిగిన నేను, అమ్మతో కలిసి ముంబై వచ్చాక లోకల్ ట్రైన్లలో ప్రయాణించాల్సి వచ్చింది. లగ్జరీ జీవితాన్ని, అలాగే కష్టాలను కూడా చూశాను' అని ఆమె తెలిపారు. అయితే, ఈ విడాకులు తనకు ఒక గొప్ప జీవిత పాఠాన్ని నేర్పాయని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఒక స్త్రీ ఆర్థికంగా, మానసికంగా స్వతంత్రంగా ఉండటం ఎంత ముఖ్యమో తనకు అప్పుడే అర్థమైందని చెప్పుకొచ్చింది.. 'ఇద్దరు వ్యక్తులు కలిసి సంతోషంగా ఉండలేనప్పుడు, బలవంతంగా ఒకే ఇంట్లో ఉండి నరకం అనుభవించడం కంటే.. విడిపోయి విడిగా సంతోషంగా ఉండటమే మంచిది. అందుకే వారు విడిపోయినందుకు నేను ఒక రకంగా సంతోషించాను' అని శృతి హాసన్ కుండబద్దలు కొట్టారు. మొదట్లో 'ఐరన్ లెగ్' అని విమర్శలు ఎదుర్కొన్నా, తన కష్టంతో నేడు దేశంలోనే అత్యధిక పారితోషికం తీసుకునే నటీమణుల్లో ఒకరిగా నిలవడం విశేషం. ప్రజెంట్ ఈ మాటలు వైరల్ అవుతున్నాయి.




## మరోమారు జంటగా శివాజీ, లయ

### నేరుగా ఓటిటిలోకి సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'.

టాలీవుడ్ సీనియర్ నటీనటులు శివాజీ, లయ చాలా కాలం తర్వాత జంటగా నటించిన క్రైమ్ కామెడీ చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం థియేటర్లకు రాకుండా నేరుగా డిజిటల్ వేదికగా విడుదలవుతోంది. అయితే ఈ సినిమా హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఈటీవీ విన్ దక్కించుకోగా.. తాజాగా స్ట్రీమింగ్ వివరాలను వెల్లడించింది. ఈ సినిమాను ఫిబ్రవరి 12 నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు ప్రకటించింది.ఒకప్పుడు వెండితెరపై సూపర్ హిట్ జోడీగా పేరు తెచ్చుకున్న శివాజీ, లయ కాంబినేషన్ అనగానే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. 'స్వయంవరం', 'టాటా బిర్లా మధ్యలో లైలా' వంటి చిత్రాల్లో వీరి కెమిస్ట్రీకి మంచి గుర్తింపు దక్కింది. ఇప్పుడు మళ్ళీ ఒక వెరైటీ టైటిల్‌తో, క్రైమ్ ఎలిమెంట్స్ కలిసిన కామెడీ ఎంటర్‌టైనర్‌తో వీరు రాబోతుండటం విశేషం. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని పెంచాయి.

## నా రాజకీయ ప్రవేశం ప్రభావం పడుతుందనుకున్నా..

### జన నాయగన్ విడుదలపై నటుడు విజయ్



విజయ్ హీరోగా నటించిన 'జన నాయగన్' చిత్రం వివాదాల్లో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే దర్శక నిర్మాతలు దీనిపై స్పందించగా.. తాజాగా విజయ్ ఈ విషయంపై మాట్లాడారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'జన నాయగన్'కు ఇలా జరగడం చాలా బాధగా ఉందన్నారు. నా నిర్మాతల గురించి నాకు బాధగా ఉంది. నేను రాజకీయాల్లోకి రావడం వల్లే నా సినిమాకు ఇలా చేస్తున్నారు. నా కారణంగా నిర్మాతలు ఇబ్బంది పడుతున్నారు. రాజకీయరంగంలోకి రాకముందే వీటన్నిటికీ సిద్ధమయ్యాను. నా సినిమాపై ఈ ప్రభావం పడుతుందని ముందే ఊహించాను' అని తెలిపారు. ఈ సినిమా నిర్మాత వెంకట్ కె.నారాయణ కూడా దీని విడుదల ఆలస్యం కావడంపై ఇటీవల బాధపడ్డారు. దశాబ్దాల పాటు అభిమానులను అలరించిన విజయ్‌కు సినిమాల నుంచి మంచి వీడ్కోలు దక్కాలని ఆయన ఆకాంక్షించినట్లు చెప్పారు. కానీ, పరిస్థితి తమ చేయి దాటిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. సెన్సార్ సమస్య వల్ల ఈనెల 9న విడుదల కావాల్సిన 'జన నాయగన్' వాయిదా పడింది. ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు అదే తేదీన మద్రాస్ హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై న్యాయస్థానం తాత్కాలిక స్టే విధించగా.. నిర్మాణసంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సినిమా విడుదల విషయంలో జోక్యానికి నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం మద్రాసు డివిజన్ బెంచ్‌నే ఆశ్రయించాలని నిర్మాతలకు సూచించింది. ఈనెల 21న సుదీర్ఘ వాదనల అనంతరం డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. మరోసారి దీనిపై విచారణ జరపాలని ఆదేశించింది.



## ఉఫ్.. ఊపిరి ఆగిపోతోంది

'నన్ను దోచుకుందువటే' మూవీతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన నభా నటేష్ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. ఆ తర్వాత 'అదుగో' అనే సినిమాలో నటించింది. కానీ ఈ చిత్రం అంతగా విజయం సాధించలేకపోయింది. ఆ తర్వాత ఎనర్జిటిక్ స్టార్ రామ్ నటించిన 'ఇస్మార్ట్ శంకర్' మూవీతో ఫుల్ ఫామ్‌లోకి వచ్చింది. దీంతో ఈ చిన్నదానికి వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా 'డిస్కో రాజా', 'సోలో బ్రతుకే సో బెటర్', డార్లింగ్ వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం నిఖిల్ సరసన 'స్వయంభు' మూవీతో పాటు నాగబంధం సినిమాలో నటిస్తోంది. అలాగే సోషల్ మీడియాలో ఫుల్ యాక్టీవ్‌గా ఉంటూ తన అందచందాలతో కుర్రకారుకు అందాల విందును వడ్డిస్తుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. తాజాగా నభా నటేష్ తన ఇన్‌స్టా వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. తాజాగా నభా తన ఇన్‌స్టాలో కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో నడుము పార్ట్స్‌తో పాటు బ్రెస్ట్ పార్ట్స్ కనిపించేలా బోల్డ్ షో చేసింది. చాలా సింపుల్ శారీలో చాలా ఎలిగెంట్‌గా కనిపించింది. హెయిర్ లీవ్ చేసుకుని చాలా నేచురల్ బ్యూటీలా కవ్వించింది. ఇక వాటికి.. 'జంట' అనే క్యాప్షన్ జోడించింది. దీంతో ఈ పోస్ట్ కాస్త నెట్టింట వైరల్‌గా మారింది. ఇక వీటిని చూసిన నెటిజన్లు ఉఫ్.. ఊపిరాగిపోతోంది అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787